Estd : 1998, RNI No.68319/98

మెట్రో ఈవినింగ్స్

ఎడిటర్ : దేవరకొండ కాళిదాస్

హైదరాబాద్, శుక్రవారం,
ఏప్రిల్ 10, 2026
పేజీలు : 8+4
సంపుటి: 28, సంచిక: 262

రూ.6/-


Published from Hyderabad | http://epaper.metroevenings.com | Metro Evenings Telugu Daily

శుక్రవారం, తేది:10-04-2026 శ్రీ పరాభవ నామ సంవత్సరం,చైత్ర మాసం,ఉత్తరాయణం-వసంత రుతువు,బహుళ పక్షం,అష్టమి,పూర్వాషాఢ,వర్జ్యం,సా.5-03ల 6.47


## పుకార్లు నమ్మొద్దు


హైదరాబాద్ (మెట్రోన్యూస్): తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని సోషల్ మీడియాలో తెగ వార్తలు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు. తాజాగా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ప్రచారాన్ని తెలంగాణ విద్యాశాఖ ఖండించింది. ఈ ప్రచారం అసత్యం, అందులో ఎలాంటి వాస్తవం లేదని తెలిపింది. ఇంటర్ ఫలితాలు ప్రకటన నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే విడుదలవుతాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. గతంలో ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ మొదటి వారంలో రిలీజ్ కాలేదన్న విషయం గుర్తు చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ 'ఫ్యాక్ట్‌చెక్' విభాగం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక పోస్ట్ పెట్టింది.

# కేసీఆర్‌తో కలిసి పనిచేస్తా



స్పష్టం చేసిన జీవన్ రెడ్డి

జగిత్యాల (మెట్రో న్యూస్): కాంగ్రెస్ నుంచి రాజీనామా భావోద్వేగానికి గురి చేసినప్పటికీ... ప్రజాభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. గత 20 మాసాలుగా అవమానాలు ఎదురైనా.. ఓపిక పట్టానన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పని చేసే అవకాశం లభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. గురువారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... ఇంటికి వచ్చిన తనను పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. అందుకు ధన్యవాదాలు చెప్పారు.



ముగిసిన పోలింగ్

## 2021 రికార్డులు బ్రేక్!

ఢిల్లీ (మెట్రోన్యూస్): అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. గురువారం సాయంత్రం 5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘంప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాలోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు.

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ ఆగని దాడులు

## హెజ్బొల్లా చీఫ్ మేనల్లుడి హతం



ఇంటర్నెట్ డెస్క్: ఇరాన్ సంచలన నిర్ణయం.. మరోసారి హర్మూజ్ జల సంధి మూసివేత.. చర్చలపై నీలినీడలు లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) దాడులను తీవ్రతరం చేసింది. హెజ్బొల్లా చీఫ్ నయీమ్ ఖాసిం మేనలుడు అలీ యూసఫ్ హర్షీని బీరుట్‌లో హత మార్చినట్లు ఐడీఎఫ్ నేడు ప్రకటించింది. హర్షీ... నయీమ్ ఖాసింకు వ్యక్తిగత కార్యదర్శి కూడా. అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన మరుసటి రోజే ఈ దాడి జరగడం ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ మేరకు 'ఎక్స్'లో ఐడీఎఫ్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఖాసిం కార్యాలయ నిర్వహణలో, భద్రత కల్పించడంలో హర్షీ కీలక పాత్ర పోషించాడని, అతడు అత్యంత సన్నిహితుడు, వ్యక్తిగత సలహాదారు అని తెలిపింది. ఈ దాడితో పాటు, లిటాని నదికి దక్షిణంగా ఆయుధాలను తరలిం చడానికి హెజ్బొల్లా ఉపయోగించే రెండు కీలక క్రాసింగ్‌లతో పాటు, దక్షిణ లెబనాన్‌లో 10 ఆయుధ నిల్వ కేంద్రాలు, లాంచర్లు, కమాండ్ సెంటర్లను కూడా ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఉత్తర ఇజ్రాయెల్ భద్రత విషయంలో రాజీపడబోమని, హెజ్బొల్లాపై దాడులను మరింత కఠినంగా కొనసాగిస్తామని ఐడీఎఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఈయల్ జమీర్ స్పష్టం చేశారు. ప్రతి కార్యాచరణ అవకాశాన్ని ఉపయోగించుకుంటామని ఆయన హెచ్చరించారు. కాగా, లెబనాన్ పై దాడుల వీడియోను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. ః మా సందేశం సుస్పష్టం... ఎవరైతే ఇజ్రాయెల్ పౌరులపై దాడులకు పాల్పడతారో వారిని నాశనం చేస్తాం అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# 23న సమ్మెకు వెళ్తాం

ఆర్టీసీ జేఏసీ



హైదరాబాద్ (మెట్రోన్యూస్): ఈ నెల 13 తర్వాత సమ్మెపై స్పష్టత ఇస్తామని తెలంగాణ ఆర్టీసీ జేఏసీ నేతలు తెలిపారు. 13న లేబర్ కమిషనర్, ఆర్టీసీ యాజమాన్యంతో చర్చిస్తామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చామని గుర్తుచేశారు. ఏప్రిల్ 23న సమ్మెకు వెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి దేనికైనా సిద్ధమని చెప్పారు.



## ఇల్లు, భూమి, కారు ఏదీ లేదు

పశ్చిమ బెంగాల్ (మెట్రోన్యూస్): పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తనకు సొంత ఇల్లు, భూమి లేదని తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. భవానీపూర్ నుంచి పోటీ చేస్తున్న ఆమె నిన్న నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో ఆమె తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. తనకు సొంత ఇల్లు, వ్యవసాయ భూమి, ఖాళీ స్థలం, నివాస సంబంధిత ఆస్తులు ఏమీ లేవని పేర్కొన్నారు. తనకు కనీసం వ్యక్తిగత వాహనం కూడా లేదని తెలిపారు. కాళీఘాట్‌లోని 30బీ హరీశ్ ఛటర్జీ వీధిలోని నివాసాన్ని తన చిరునామాగా పేర్కొన్నారు. ఈ ఇల్లు తన పేరు మీద రిజిస్టర్ కాలేదని తెలిపారు.



మీడియాపై ఏ పార్టీ దాడి చేసినా

## ఖండిస్తా

చిత్తూరు (మెట్రోన్యూస్): మీడియా స్వేచ్ఛ, మాతృభాష ప్రాముఖ్యతపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. చిత్తూరులోని ఎన్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన, నూతన వసతి గృహాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇటీవల మీడియా సంస్థలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆయన స్పందిస్తూ... వార్తల్లో అసత్యాలు ఉంటే శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందని, కానీ భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్యలను ఏ రాజకీయ పార్టీ చేసినా తాను తీవ్రంగా ఖండిస్తానని స్పష్టం చేశారు. మాతృభాషను మర్చిపోవడం అంటే అమ్మను మర్చిపోవడమేనని, జన్మనిచ్చిన తల్లిని, ఊరిని, దేశాన్ని ఎప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియా ఊబిలో పడి సమయాన్ని వృథా చేయవద్దని, చదువుతో పాటు ఆటలకు, యోగాకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## గోదావరి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు

హైదరాబాద్ (మెట్రో న్యూస్): రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు.

# హైదరాబాద్‌కు వాటర్ బ్యాంక్!

హైదరాబాద్ (మెట్రో న్యూస్): హైదరాబాద్ చుట్టూ 158 కి.మీ మేర విస్తరిస్తున్న రేడియల్ రింగ్ మెయిన్ కేవలం పైపుల నెట్వర్క్ కాదు. నగర భవిష్యత్తుకు ఒక వాటర్ బ్యాంక్. కృష్ణ, గోదావరి నదులను అనుసంధానించడం ద్వారా ఒక ప్రధాన పైపులైన్‌కు నష్టం వాటిల్లినా మరోవైపు నుంచి నీటిని మళ్లించేలా రెడెండెన్సీ వ్యవస్థను రూపొందిస్తున్నారు. ట్యాంకర్ మాఫియా గుప్పిట్లో ఉన్న శివారు ప్రాంతాలకు విముక్తి కలిగిస్తూ 24/7 సరఫరాకు హామీ ఇస్తుందని అధికారులు తెలిపారు.



## జీవన్ రెడ్డి తప్పుడు నిర్ణయం తీసుకున్నరు




హైదరాబాద్ (మెట్రో న్యూస్): ఎంపీ అరవింద్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లాలనుకోవడం తప్పుడు నిర్ణయమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. జీవన్ రెడ్డి పార్టీ మారాలనుకోవడం తొందరపాటుతో తీసుకున్న నిర్ణయమని తెలిపారు. జీవన్ రెడ్డి అంటే తనకు చాలా గౌరవమని చెప్పుకొచ్చారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నిశాంత్ కార్తికేయ బీజేపీలో చేరారు.



# ప్రాణం తీసిన మటన్ ముక్క

మహబూబాబాద్ (మెట్రోన్యూస్): మహబూబాబాద్ జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. విందు భోజనం చేస్తుండగా మాంసం ముక్క గొంతులో ఇరుక్కోవటంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. మంగళవారం చోటుచేసుకున్న ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. గూడూరు మండలం పిల్లిగుండ్ల తండాలో మంగళవారం దుర్గమ్మ పండుగ జరిగింది. 45 ఏళ్ల బానోత్ బిచ్చా తన బంధువులతో కలిసి రాత్రి విందు భోజనం ఏర్పాటు చేసుకున్నాడు. విందు భోజనం చేస్తుండగా ఊహించని విషాదం చోటుచేసుకుంది.

## ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలి



హైదరాబాద్ (మెట్రో న్యూస్): ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని క్రిసెంట్ గేటెడ్ కమ్యూనిటీ వాసులతో సీనియర్ సిటిజన్ ఫోరం రమేషబాబు ఆధ్వర్యంలో మీట్‌అండ్ గ్రీట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్‌యాదవ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రాధాకృష్ణయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడుతూ.. విద్యావంతులు సమాజంలో మార్పు కోసం కృషి చేయాలన్నారు.

# అక్షరమే ఆయుధం కావాలి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం (మెట్రో న్యూస్):అక్షరమే ఆయుధంగా మలుచుకొని జీవితంలో బాగా ఎదగాలి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలంగాణ బిడ్డలకు సూచించారు. కేవలం అక్షరం ద్వారానే సమ సమాజం, అంతరాలు లేని ఆదర్శ సమాజం సాధ్యమవుతుందని అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం పరిధిలోని బోనకల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న 20 లక్షల మంది విద్యార్థులకు రానున్న జూన్ రెండు నుంచి అల్పాహార పథకం... ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు తెలిపారు. విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు పెడుతుంది... రాష్ట్రంలో పుట్టిన ప్రతిబిడ్డ తాను ఎంతవరకు చదువుకుంటే అంతవరకు సౌకర్యాలు కల్పించాలని, అద్భుతమైన మానవ వనరులుగా మన విద్యార్థులను తీర్చిదిద్దాలని విద్యాశాఖను చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి వారికి కావలసిన సౌకర్యాలు అన్ని కల్పిద్దామని తనతో స్పష్టం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డ బాగా చదువుకోవాలి. ఆర్థిక వసతులు లేక, తల్లిదండ్రులు సహాయం చేయక చదువుకోలేకపోయాం అనే బాధ రాష్ట్రంలో పుట్టిన ఏ బిడ్డకు ఉండొద్దు... కార్పొరేట్ వసతులతో కూడిన విద్యను రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పీఏసీ సమావేశం



హైదరాబాద్ (మెట్రో న్యూస్ ): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ గురువారం జరిగింది. కీలక సమావేశానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీ చామలమాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడే కార్యకర్తలకు ఎల్లప్పుడూ సము చిత స్థానం ఉంటుందన్నారు ఈ సమావేశానికి ము ఖ్య అతి థులుగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు వంశీచంద్ రె డ్డి ఇబ్ర హీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంషాబాద్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణ రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల, మరియు మోహినాబాద్ మున్సిపల్ చైర్మన్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు పోటీ చేసిన ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు ప్రాధాన్యం

## అరైవ్-అలైవ్ వారోత్సవాలపై సీఎస్ సమీక్ష



హైదరాబాద్ (మెట్రో న్యూస్): 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గురువారం సచివాలయంలో డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సమీక్షించారు. ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా "అరైవ్-అలైవ్" కార్యక్రమాలు జరగనున్నాయి. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాలను తక్షణమే నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజల ప్రాణాలను రక్షించడానికి, రాష్ట్రవ్యాప్తంగా సురక్షిత రహదారులను ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని సిఎస్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, సమాచార కమిషనర్ ప్రియాంక, జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లు మరియు పోలీస్ కమిషనర్లు పాల్గొన్నారు.

# 1.09కేజీల గంజాయి పట్టివేత



హైదరాబాద్ (మెట్రో న్యూస్ ): రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏ టీమ్ సీఐ బాలరాజు సిబ్బంది కలిసి ఘటేస్కర్ మండలం మక్తా విలేజ్‌లోని నర్మాద హోమ్స్ లో గంజాయి అమ్మకాలు జరుపుతు న్నారనే సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 1.09 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో షేక్ సహీద్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితుడి తో పాటు గండా సత్యసాయి, తోగరు అక్షిత్ పటేల్, ఇంద్రావత్ లోకేష్ నాయక్‌లపై కేసు నమోదు చేశారు. ఈ నలుగురు పాడేరు నుంచి గంజాయి తీసుకొని వచ్చి ఘట్కేసర్‌లో అమ్మకాలు జరుపుతు న్నారని అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్ తెలిపారు.

# ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థ బలోపేతం

## ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ



హైదరాబాద్ (మెట్రో న్యూస్): రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో బాధితులను తక్షణమే హాస్పిటల్స్‌కు తరలించి వారి ప్రాణాలు కాపాడేలా ప్రభుత్వం సమగ్ర ట్రామా కేర్ పాలసీని ప్రభుత్వం ప్రారంభించిందని వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారుల వెంబడి అవసరమైన అన్ని వసతులతో 109 ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. రోడ్డు ప్రమాదం, ఇతర అత్యవసర పరిస్తితి ఏర్పడిన పది నిమిషాల లోపలే ఘటనా స్థలానికి చేరుకునేలా ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం అని వెల్లడించారు. కొండాపూర్‌లో వంద బెడ్ల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే అరికపూడి గాంధీతో కలిసి మంత్రి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా 108 అంబులెన్సుల సంఖ్య పెంచుతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 31 క్రిటికల్ కేర్ బ్లాకులు ఏర్పాటు చేస్తున్నాం. నిజామాబాద్, నల్గొండ, కరీంనగర్, మహబూబాబాద్, జగిత్యాల్, సంగారెడ్డి, నారాయణపేట్, ఆదిలాబాద్‌లో క్రిటికల్ కేర్ బ్లాకులను ఇప్పటికే ప్రారంభించుకున్నాం. మరో 21 సీసీబీల నిర్మాణం కొనసాగుతోంది. ఈ ఏడాది చివరికలా అన్నీ అందుబాటులోకి తీసుకొస్తాం. కొండాపూర్‌లో 41 కోట్ల రూపాయలతో వంద బెడ్ల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేసుకున్నాం. వీలైనంత వేగంగా నిర్మాణం పూర్తి చేసి, అత్యాధునిక వసతులతో వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం అని వివరించారు.

# ఘనంగా ఎన్ ఎస్ యూ ఐ ఆవిర్భావ దినోత్సవం



హైదరాబాద్ (మెట్రో న్యూస్ ): ఎన్ ఎస్ యూ ఐ ఆవిర్భావ దినోత్సవం గురువారం గాంధీ భవన్లో ఘనంగా జరిగింది. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఏ రంగం లోనైనా పని తోనే గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఎన్ ఎస్ యూ ఐ నా మాతృ సంస్థ అని తెలిపారు మొక్కలుగా ప్రస్థాన మొదలై వృక్షంగా టి పిసిసి చీఫ్‌గా అసాధారణ ప్రస్థానాన్ని ఆయన గుర్తు చేశారు. జాతీయ నాయకులు చాలా వరకు ఎన్ ఎస్ యూ నుంచి ఫాక్టరీ నుంచి వచ్చిన వారే నని ఆయన తెలిపారు. ఉక్కు మహిళ ఇందిరా గాంధీ ప్రోద్బలంతో ఎన్ ఎస్ యూ ఐ ఎర్పాటు అయిందని చెప్పారు. ఎన్ ఎస్ యూ ఐ నుంచివచ్చినవారుతెలంగాణలోముఖ్యపదవుల్లో అధికంగా ఉన్నారన్నారు పని చేసుకుంటూ పోతే పార్టీ తప్పక గుర్తిస్తుందని తెలిపారు.

# జీవన్ రెడ్డికి పార్టీ ఎంతో చేసింది

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్ (మెట్రో న్యూస్): జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని ఎవరికి ఇవ్వని విదంగా ఆయనకు పార్టీ 14 సార్లు బి ఫామ్ ఇచ్చిందని టీపీసీసీఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గురువారం ఆయన గాంధీ భవన్లో మీడియా చిట్ చాట్‌లో మాట్లాడారు. రాజకీయ నాయకులు పరిస్థితులను బట్టి ముందుకి వెళ్ళాలని అన్నారు. జీవన్ రెడ్డి విమర్శలు ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరన్నారు సీఎం రేవంత్ పోవాలని చెప్పడానికి జీవన్ రెడ్డి ఎవరని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ను విమర్శించే ముందు జీవన్ రెడ్డి గతంలో బి ఆర్ ఎస్ పై చేసిన విమర్శలకు సమాధానం చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్, బీజేపీ వేర్వేరు కాదని బీజేపీ , బి ఆర్ ఎస్ రేపైనా కలుస్తాయని తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో ఎవరు బాగుపడేది లేదని మార్పు వచ్చింది కాబట్టి బి ఆర్ ఎస్ పోయిందన్నారు మంత్రి పొంగులేటి పై వచ్చిన ఆరోపణలపై ప్రూఫ్ ఉంటే అప్పుడు కాంగ్రెస్ ఆలోచిస్తుందని తెలిపారు. పొంగులేటి పై విమర్శలు కాదని ఆధారాలు ఉంటే గాంధీ భవన్ కు వచ్చి ఇవ్వండని ఆయన బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. ఆధారాలు తీసుకొని చర్చకు రండని చర్చకు తాను సవాలు సిద్ధమని ఆయన సవాల్ చేశారు ఫస లేని ఆరోపణలు చేయొద్దన్నారు నాదర్గుల్ భూముల కుంభకోణం బిఆర్ఎస్ హయంలో జరిగిందని బట్ట కాల్చి వేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. బి ఆర్ ఎస్ దోపిడి గురించి ప్రజలకు అర్థమైందని మేము కట్టినప్రాజెక్టులకు ఇప్ప టిదాకా ఎక్కడ గీత కూడా పడలేదని మీరు కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలిపోతుందని ఆయన బీఆర్ఎస్ నాయకుల్ని ఉద్దేశించి అన్నారు. మంత్రి వర్గ విస్తరణ ముఖ్యమంత్రి పరిధిలోని అంశమని నాకున్న సమాచారం ప్రకారం మంత్రి వర్గ విస్తరణలో ఇప్పట్లో ఉండదని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

# చంచల్ గూడ జైలులో మెగా హెల్త్ క్యాంప్

## ప్రారంభించిన మంత్రి దామోదర రాజనరసింహ



హైదరాబాద్ (మెట్రో న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చంచల్గూడ సెంట్రల్ జైలులో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని అన్ని 35 జైళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. జైళ్లలోని ఖైదీల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటుకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య, వైద్య,కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర రాజ నరసింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయ నను జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్ ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్. చోంగ్తు, ఐఏఎస్; హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి హరి చందన దాసరి,ఆరోగ్య,కుటుంబ సంక్షేమ కమిషనర్ మరియు ఎన్హెచ్ఎం డైరెక్టర్ డా. ఎస్. సంగీత సత్యనారాయణ వైద్య విద్యా డైరెక్టర్ డా. ఏ. నరేంద్ర కుమార్; ప్రజా ఆరోగ్య డైరెక్టర్ డా. బి. రవీందర్ నాయక్; తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. జె. అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జైళ్ల శాఖ నుంచి ఐజీ ఎన్. మురళీ బాబు, డీఐజీ డా. డి. శ్రీనివాస్, చంచల్గూడ సూపరింటెండెంట్ ఎన్. శివకుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఫార్మసిస్టులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది విస్తృతంగా సేవలందించారు. ఈ కార్యక్రమం జైళ్ల శాఖ, ఆరోగ్య శాఖ, నేషనల్ హెల్త్ మిషన్ మధ్య ఉన్న సమన్వయానికి నిదర్శనంగా నిలిచింది. జైళ్లలో అవసరమైన వైద్య సేవలను సమర్థవంతంగా అందించడంలో ఈ భాగస్వామ్యం కీలకంగా మారింది. జైళ్ల శాఖ భద్రతతో పాటు మానవీయత, సంస్కరణల దిశగా కృషి కొనసాగిస్తామని పునరుద్ఘాటించింది.

# సమతా కిచెన్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం



హైదరాబాద్ (మెట్రో న్యూస్ ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా హైదరాబాద్ కలెక్టరేట్‌లో సమతా కిచెన్ ను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్లు, ట్రాన్స్ జెండర్లకు ఈఆర్ఎస్ చెక్కుల ను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, సమతా కిచెన్ ఫౌండేషన్ మయూర్ పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమతా కిచెన్ ను ప్రారంభించడం హర్షనీ యమన్నారు ట్రాన్స్ జెండర్లకు ఈఆర్ఎస్ కింద చెక్కులు పంపిణీ చేసుకుంటూ దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్లు పంపిణీ చేసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందనీ తెలిపారు. అందులో భాగంగా దివ్యాంగులకు ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జితేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, జిల్లా దివ్యాంగులు, వృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ సంక్షేమ అధికారి రాజేందర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అశన్న, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కోటాజీ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి ప్రవీణ్, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఇలియా అహ్మద్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పవన్ కుమార్, ఏవో విజయలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అబ్కారీ భవన్‌లో అమ్మవారి వార్షికోత్సవమ్

## పూజలు చేసిన కమిషనర్



హైదరాబాద్ (మెట్రో న్యూస్): అబ్కారీ భవన్లో కొలువైన శ్రీ లలిత త్రిపుర సుందరి అమ్మవారికి కమిషనర్ సీ, హరికిషన్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆబ్కారీ భవన్‌లో శ్రీ లలిత త్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో 16వ వార్షికోత్సవత్స వేడుకలు జరుగగా కమిషనర్ హరికిషన్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో దేవాలయంలో వేద పండితులతో గురువారం ఉదయం 6 గంటల నుంచి లలిత త్రిపుర సుందరి అమ్మవారికి అభిషేకాలు. గణపతి పూజ కార్యకమ్రాలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు చండీ హోమం నిర్వహించారు. హోమ గుండం వద్ద, అమ్మవారి దేవాలయంలో కమిషనర్ సి. హరికిరణ్ ప్రత్యేక పూజాలు నిర్వహించారు. వేద పండితులు ఆశ్వీరాదాలు కమిషనర్‌కు అందించారు. కమిషనర్‌తోపాటు దేవాలయ కమిటీ సభ్యులు డీసీ కృష్ణప్రియ, టీజీబీసీఎల్ అసిస్టెంట్ మేనేజర్ విజయలక్ష్మీ, విజయ, జ్ఞానేశ్వర్‌తో ఆబ్కారీ భవన్‌లోని డిప్యూటి డీసీలు, ఏసీలు, ఈఎస్‌లు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలోని శ్రీ లలిత త్రిపుర సుందరి అమ్మవారిని ఎక్సైజ్ ఉద్యోగులందరు దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్ హెస్సెనీ, కస్తూరి వెంకట్వేర్లు, కట్కూరి శ్రీకాంత్ ఇతర ఉద్యోగులు హాజరయ్యారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి 16వ వార్షికోత్సవం సందర్భంగా ఆబ్కారీ భవన్‌లో ఉద్యోగులందరికి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు.

మెట్రో

3

హైదరాబాద్,
శుక్రవారం,
ఏప్రిల్ 10, 2026





# బీఆర్ఎస్‌కు బూమరంగ్

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూపిస్తూ, అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణల్లో లోతులకు వెళ్తే.. బీఆర్ఎస్ ఎత్తిచూపుతున్న అనేక వ్యవహారాల మూలాలు వారి పదేళ్ల హయాంలోనే ఉంటున్నాయి. ప్రభుత్వంపై బురద చల్లాలనే తొందరలో, ఆయా నిర్ణయాలు,ఒప్పందాలు తమ హయాంలోనే జరిగాయన్న విషయాన్ని విస్మరించడం వల్ల ప్రతిపక్షం ఇప్పుడు ఆత్మరక్షణలో పడాల్సి వస్తోంది.**

హైదరాబాద్ (మెట్రోన్యూస్): నాదర్‌గుల్ భూముల విషయంలో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. కానీ, ప్రభుత్వ వర్గాలు, పాత రికార్డులను బయట పెట్టాయి. సదరు భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ప్రక్రియ, దానికి సంబంధించిన ఫైళ్ల కదలిక అంతా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే పూర్తయ్యాయని తేలింది. ప్రస్తుతం జరిగినవి కేవలం గతంలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన కొనసాగింపు చర్యలే కావడంతో, బీఆర్ఎస్ ఆరోపణలు గాలిలో కలిసిపోయాయి. చివరకు ఈ అంశంపై నోరు మెదపలేని పరిస్థితి ఆ పార్టీ నేతలకు ఎదురైంది.

బీఆర్ఎస్ ఆరోపిస్తున్న హ్యామ్ రోడ్ల నిర్మాణం, హిల్ట్ పాలసీ వ్యవహారాలు కూడా ఇప్పుడు ఆ పార్టీకి కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టాయి. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి కోసం హ్యామ్ పద్ధతిలో చేపట్టిన టెండర్లలో అవినీతి జరిగిందని ప్రతిపక్షం గగ్గోలు పెట్టినప్పటికీ, అసలు ఈ విధానానికి శ్రీకారం చుట్టింది, పైలట్ ప్రాజెక్టుల పేరుతో టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారిక రికార్డులు వెల్లడిస్తున్నాయి. అలాగే హిల్ట్ పాలసీకి సంబంధించిన ముసాయిదాలు కేసీఆర్ హయాంలోనే రెడీ అయ్యాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు రూపొందించిన విధివిధానాలనే ఇప్పుడు కాంగ్రెస్ అమలు చేస్తుంటే, వాటిని స్కామ్ లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. తాము చేసిన ఆరోపణలు తిరిగి తమ మెడకే చుట్టుకుంటుండటంతో, బీఆర్ఎస్ శ్రేణులు ఇప్పుడు డిఫెన్స్‌లో పడుతున్నాయి. సోషల్ మీడియాలో భారీగా ప్రచారం చేసిన అంశాలపై ప్రభుత్వం ఆధారాలతో సహా కౌంటర్ ఇస్తుండటంతో, అటు నేతలు ఇటు సోషల్ మీడియా వింగ్ మౌనం పాటించాల్సి వస్తోంది. రాజకీయాల్లో అధికార పన్ని విమర్శించడం ప్రతిపక్ష బాధ్యత అయినప్పటికీ, ఆ విమర్శలు పక్కా ఆధారాలతో ఉండాలి. తమ హయాంలో జరిగిన లోపాలను కూడా ఇప్పుడు జరిగినట్లుగా ప్రచారం చేయడం వల్ల బీఆర్ఎస్ సెల్ఫ్ గోల్ చేసుకున్నట్లవుతోంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో బీఆర్ఎస్ చేసే నిజమైన విమర్శలను కూడా ప్రజలు నమ్మే పరిస్థితి ఉండదని అంచనా వేస్తున్నారు.

## బాలికపై అత్యాచారం..




## నిందితుడిపై పోక్సో కేసు

నల్గొండ (మెట్రోన్యూస్) : నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బాలిక (9) పై ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. నిన్న రాత్రి జరిగిన ఈ అఘాయిత్యంపై బాధితురాలి తల్లి నల్లగొండ బాలల సంరక్షణ కేంద్రంలో ఫిర్యాదు చేయగా అధికారులు బాలిక స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు నిందితుడిపై పోక్స్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. కాగా నిందితుడిని రక్షించేందుకు మిర్యాలగూడకు చెందిన బడా రాజకీయ నాయకులు శత విధాల ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. ఎస్పీ సీరియస్ యాక్షన్‌తో నిందితుడిని అరెస్ట్ చేశారు.

## హైదరాబాద్ శివార్లలో అగ్నికీలలు..

### రెండు చోట్ల భారీ ప్రమాదాలు

హైదరాబాద్ (మెట్రో న్యూస్): హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో వరుసగా చోటు చేసుకుంటున్న అగ్ని ప్రమాదాలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. జీడిమెట్ల, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు వేర్వేరు భారీ అగ్ని ప్రమాదాలతో స్థానికులు భయంతో పరుగులు తీశారు.

### ఇంధన కొరత ఆందోళనలు


## గల్ఫ్ దేశాలకు కేంద్ర మంత్రులు

ఇంటర్నెట్‌డెస్క్: అమెరికా– ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ.. దేశీయంగా ఇంధన కొరతపై ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ఖతార్ పర్యటనకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు.హర్దీప్ సింగ్ పురీ ఈనెల 9–10 తేదీలలో ఖతార్లో పర్యటించనున్నట్లు సంబంధిత శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయన పర్యటనకు సంబంధించి స్పష్టమైన కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. కాగా.. ఇరాన్ ప్రతీకార దాడులకు గురైన గల్ఫ్ దేశాల్లో ఖతార్ కూడా ఒకటి. ఈ దాడుల నేపథ్యంలో ఎల్ఎన్ ఉత్పత్తి, ఎగుమతులను ఖతార్ అధికారులు నిలిపివేశారు. తాజాగా కాల్పులా విరమణ ఒప్పందం కుదరడంతో ఉత్పత్తులను పునఃప్రారంభించాలని అక్కడి అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

### ఒప్పందం అమలయ్యే వరకు

## వెనక్కి తగ్గేది లేదు


ఇంటర్నెట్ డెస్క్: ఇంటర్నెట్ డెస్క్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించడం కోసం కాల్పుల విరమణ ఒప్పందం జరిగినా.. పలు ప్రాంతాల్లో దాడులు కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాలపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక పోస్ట్ చేశారు. యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తిస్థాయి ఒప్పందం అమలయ్యేంత వరకు.. తమ దేశానికి చెందిన యుద్ధనౌకలు, బలగాలు ఇరాన్ చుట్టూనే ఉంటాయని ట్రంప్ స్పష్టం చేశారు. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే పరిణామాలు మరింత తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. యుద్ధం ముగించే విషయంలో ఇరాన్ తో పూర్తిస్థాయి ఒప్పందం కుదిరి



అది అమల్లోకి వచ్చేంత వరకు మా యుద్ధ నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది, ఆయుధాల వంటివన్నీ ఇరాన్, దాని పరిసర ప్రాంతాల్లోనే మోహరించి ఉంటాయి. ఏదైనా కారణంతో ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే గనుక.. మునుపెన్నడూ చూడనంత స్థాయిలో మేం విరుచుకుపడతాం. ఈలోగా.. అమెరికా సైన్యం విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తూ ఉంటుంది. ఇక, ఇరాన్ వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాలు ఉండకూడదు. హర్మూజ్ జలసంధిని తెరిచి, దాన్ని సురక్షితంగా ఉంచాల్సిందే అని ట్రంప్ తన ట్రూత్ పోస్ట్లో రాసుకొచ్చారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండండి

ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ




హైదరాబాద్ (మెట్రో న్యూస్): అనారోగ్యకర అలవాట్లతో జీవితాన్ని పాడు చేసుకోవద్దని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఆరోగ్యం లేకుంటే ఎంత మంచి సంపాదన ఉన్నా వృథానే.. అని చెప్పారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. మరీ ముఖ్యంగా ఇంజక్షన్ల ద్వారా డ్రగ్స్ తీసుకోవడం వల్ల హెచ్ఐవీ, ఇతర రోగాలు వ్యాపించే ప్రమాదం ఉంది. వ్యక్తులు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. హెల్త్ వీక్‌లో భాగంగా హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ... కేబుల్ బ్రిడ్జ్‌పై గురువారం నిర్వహించిన మానవహారం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఒక్కప్పుడు హెచ్ఐవీ ప్రాణాంతక వ్యాధి.. కానీ, ఇప్పుడు ప్రాణాంతక వ్యాధి కాదు. సమయానికి పరీక్షలు, సరైన చికిత్స తీసుకుంటే నాలుగైదు దశాబ్దాలు కూడా సాధారణ జీవితాన్ని గడపవచ్చునని మంత్రి తెలిపారు. దీనికి ప్రభుత్వం ఉచితంగా టెస్టులు, చికిత్స, మెడిసిన అందిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 127 టెస్టింగ్ సెంటర్లు, 33 ఆర్ట్ సెంటర్ల ద్వారా 1.14 లక్షల మంది పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నాం. సమాజంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, మానవ హారాలు, మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నాం. హెచ్ఐవీ బాధితులను సామాజికంగా ఇబ్బంది పెట్టడం సరికాదు.

## ఎమ్మెల్యేను కూడా వదలని సైబర్ నేరగాళ్లు



హైదరాబాద్ (మెట్రో న్యూస్): జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి సైబర్ నేరగాళ్లు షాక్ ఇచ్చారు. ఓ వ్యక్తి ఎమ్మెల్యేకు కాల్ చేసి తనకు తాను ఆర్థిక శాఖ సెక్రటరీగా పరిచయం చేసుకున్నాడు. వికసిత్ భారత్ స్కీమ్ కింద అర్హులకు రూ.10 లక్షల లోన్ ఇప్పిస్తానని నమ్మించాడు. దరఖాస్తుకు ఇవాళే చివరి రోజని, రూ.2,500 పంపాలని కోరగా.. ఎమ్మెల్యే 40 మంది లబ్ధిదారులకు కలిపి రూ.లక్ష ఫోన్‌పే చేశారు.

## ప్రశాంతంగా 3 రాష్ట్రాల పోలింగ్...



హైదరాబాద్ (మెట్రో న్యూస్): రెండు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి గురువారం జరుగుతున్న పోలింగ్ ప్రశాంతంగా సాగుతోంది. అసోం, కేరళం రా(ష్ట్రాలు, యూటీ పుదుచ్చేరిలో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ బూతులకు తరలివస్తున్నారు. ఈ మూడు చోట్ల ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరి కనిపించారు. మధ్యాహ్నానికి పోలింగ్ 50 శాతానికి చేరువలో ఉండటం గమనార్హం. అసోం రాష్ట్రంలో ఉదయం 11 గంటలకే దాదాపు 40 శాతం పోలింగ్ నమోదుకావడం విశేషం. ఇక్కడ హ్యాట్రిక్ సాధించాలని చూస్తున్న ఎన్డేయే కూటమికి కాంగ్రెస్ గట్టి పోటీనిస్తోంది. మొత్తం 126 అసెంబ్లీ సీట్లకు పోలింగ్ జరుగుతోంది. రెండున్నర కోట్ల మంది ఓటర్లున్నారు. నినిఇక దక్షిణాదిన కేరళంలో అధికార పక్షమైన ఎల్డీఎఫ్, ప్రతిపక్షమైన యూడీఎఫ్ కూటముల మధ్యే తీవ్ర పోటీ నెలకొంది. ఎన్డేయే కూటమి సైతం పోటీలో ఉంది. వరసగా మూడో సారి గెలవాలని ఆశిస్తున్న కమ్యూనిస్టుల కూటమిపై ఎలాగైన విజయం సాధించాలని కాంగ్రెస్ కూటమి పోరాడుతోంది.

### ఎండల తీవ్రత



## ఉమ్మడి ఖమ్మం,మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

హైదరాబాద్ (మెట్రో న్యూస్): తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 10 గంటల నుంచే భానుడి భగభగలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు మరో 3 డిగ్రీలు పెరుగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. గురువారం ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మిగతా అన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.



## తెలంగాణ బీజేపీలో నిధుల గోల్ మాల్ గోల!

హైదరాబాద్ (మెట్రో న్యూస్): తెలంగాణ బీజేపీలో మున్సిపల్ ఎన్నికల నిధుల గోల్ మాల్ వ్యవహారం దుమారం రేపుతోంది. ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర పార్టీ నుండి అందిన భారీ నిధులు క్షేత్రస్థాయికి చేరలేదని, మధ్యలోనే గోల్ మాల్ అయ్యాయంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అభ్యర్థులకు అందాల్సిన ఆర్థిక సాయం విషయంలో కొందరు కీలక నేతలు చేతివాటం ప్రదర్శించారనే ఆరోపణలు పార్టీ శ్రేణుల్లోనే అసహనాన్ని పెంచుతున్నాయి.ఆర్థిక లావాదేవీల్లో జరిగిన పొరపాట్లు , నిధుల వినియోగంపై పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహించడానికి అధిష్టానం ఒక ప్రత్యేక దూతను హైదరాబాద్‌కు పంపినట్లు తెలుస్తోంది. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కీలక నేతలతో సమావేశమైన సదరు నేత, నియోజకవర్గాల వారీగా అందిన నిధులు, ఖర్చు చేసిన వివరాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. లెక్కల్లో తేడాలు వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర నాయకత్వం సంకేతాలు ఇచ్చినట్లు చెబుతున్నారు.ఈ వార్తలను రాష్ట్ర స్థాయి నేతలు కొందరు ఖండిస్తున్నారు. ఇది కేవలం పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రత్యర్థులు చేస్తున్న కుట్ర అని, ప్రతి రూపాయికి లెక్క ఉందని వారు వాదిస్తున్నారు. మరోవైపు, సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు కార్యకర్తల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. ఈ నిధుల వివాదం పార్టీ నాయకత్వంపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్న ఆందోళన పార్టీ వర్గాల్లో నెలకొంది.

కృషితోనాస్తి దుర్భిక్షం

మెట్రో ఈవెనింగ్

4, హైదరాబాద్ శుక్రవారం ఏప్రిల్ 10, 2026

# ట్రంప్ ను వెర్రి వెంగలప్పను చేసిన ఇరాన్

అంతర్జాతీయ ఒప్పందాలు అంటే ప్రతి పదం.. ప్రతి అక్షరం ఆచితూచి వాడుతుంటారు. కానీ ఇరాన్ ప్రతిపాదించిన 10 పాయింట్ల సీజ్‌ఫైర్ డాక్యుమెంట్‌లో వెలుగు చూసిన విషయాలు చూస్తుంటే ట్రంప్ యంత్రాంగం ఇరాన్ వేసిన వ్యూహాత్మక ఉచ్చులో చిక్కుకుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ప్రముఖ వార్తా సంస్థ అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ) వెల్లడించిన కథనం ప్రకారం.. ఈ ఒప్పందంలోని పార్సీ (ఫార్సీ) , ఇంగ్లీష్ వెర్షన్ల మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయి. అసలేం జరిగింది? ఆ తేడాలేంటి? ఒప్పంద పత్రంలోని పార్సీ వెర్షన్‌లో యురేనియం శుద్ధిపై ఇరాన్‌కు ఉన్న సార్వభౌమ హక్కును అంతర్జాతీయ సమాజం గుర్తించాలి అనే నిబంధన చాలా స్పష్టంగా ఉంది. అయితే విస్మయానికి గురిచేసే విషయం ఏమిటంటే, అదే పాయింట్ ఇంగ్లీష్ వెర్షన్‌లో అసలు లేనే లేదు. యురేనియం అనేది అణ్వాయుధాల తయారీకి గుండెకాయ వంటిది. దీనిపై హక్కును గుర్తించడమంటే ఇరాన్ అణు కార్యక్రమాలకు అమెరికా పరోక్షంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లే అవుతుంది. ఇంగ్లీష్ వెర్షన్ చదివిన అమెరికా ప్రతినిధులు అంతా సవ్యంగానే ఉందని భావించి సంతకం చేస్తే ఇరాన్ మాత్రం తన స్థానిక భాషా పత్రంలో తనకు అనుకూలమైన నిబంధనలను చొప్పించిఅమెరికానే దీనికి అంగీకరించింది అని తన ప్రజలకు, మిత్రదేశాలకు చెప్పుకునే అవకాశం దక్కించుకుంది. ట్రంప్ వైఖరిపై విమర్శలు ఈ పరిణామం డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాత్మక శక్తిపై ఆయన బృందం యొక్క సమర్థతపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. అంతర్జాతీయ

## //ఎడిటోరియల్//

స్థాయి ఒప్పందాలు జరిగేటప్పుడు ట్రాన్స్‌లేషన్ విషయంలో క్రాస్-చెక్ చేసుకోకపోవడం ఒక చారిత్రక తప్పిదంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్‌ను దారికి తెచ్చానని ప్రగల్భాలు పలికిన ట్రంప్ చివరకు వారి భాషా వ్యూహంలో వెర్రి వెంగలప్ప అయ్యారా అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ఈ ఒప్పందం వెనుక పాకిస్తాన్ మధ్యవర్తిత్వం ఉందని ట్రంప్ స్వయంగా ప్రకటించడం కూడా పలు దేశాలను ఆశ్చర్యానికి గురిచేసింది. నిజానికి ఇది అమెరికా గౌరవప్రదంగా వెనక్కి తగ్గడానికి ఎంచుకున్న దారి అని కొందరు అంటున్నా ఇరాన్ మాత్రం దీనిని తన విజయంగా మార్చుకుంది. ట్రంప్ వెనకడుగు వెనుక అసలు కథ! వ్యూహాత్మక తెలివితేటలు చూపిన ఇరాన్ ఇరాన్ ఈ విషయంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించింది. ఒకే పత్రానికి రెండు భాషల్లో రెండు రకాల అర్థాలు వచ్చేలా రూపొందించడం ద్వారా అంతర్జాతీయ సమాజానికి తాము శాంతిని కోరుకుంటున్నట్లు ఇంగ్లీష్ వెర్షన్ ద్వారా నమ్మించింది. తమ దేశ సార్వభౌమత్వాన్ని, అణు హక్కులను కాపాడుకున్నామని పార్సీ వెర్షన్ ద్వారా తన దేశస్థులకు హామీ ఇచ్చింది. ఈ ఘటన అంతర్జాతీయ దౌత్యరంగంలో ఒక పాఠం వంటిది. దేశాధినేతలు సంతకాలు చేసే ముందు ప్రతి చిన్న విషయాన్ని లోతుగా విశ్లేషించకపోతే ఎంతటి నవ్వులపాలవ్వాలో ఈ ట్రంప్-ఇరాన్ వివాదం స్పష్టం చేస్తోంది. ఇరాన్ వేసిన ఈ వ్యూహాత్మక ఎత్తుగడ ముందు ట్రంప్ యంత్రాంగం తేలిపోయిందనేది ఇప్పుడు జగమెరిగిన సత్యం. భాషా వ్యత్యాసాల సాకుతో ఇరాన్ ఒక పెద్ద దౌత్య యుద్ధంలో విజయం సాధించినట్లయ్యింది.

## తోబుట్టువులు

మెట్రో డైలీ


(10 ఏప్రిల్ "అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం" సందర్భంగా)

దేవుడు ఇచ్చిన ప్రసాదం వలె..
కన్నోళ్ల జన్యువులను పంచుకొని..
పేగుబంధాలను పెనవేసుకొని..
రక్త సంబంధాలను పేనుకొని..
జీవితకాల ప్రాణ మిత్రుల వలె..
చెట్టుకు వేరు, చేపకు నీరు వలె..
జీవితాంతం నేనున్నాను అంటూ..
ఆపదలో ఆత్మీయ నేస్తంగా..
తన కోసం నిత్యం ప్రార్థనలు చేస్తు
భవనాన్ని నిలిపే గట్టి పిల్లర్ల వలె
నీ రక్తానికి నా రుధిర ధారలంటూ..
నీ కష్టాన్ని నేను మోస్తానంటూ..
నీ వేడుకలో భాగమవుతానంటూ..
నీ బాధలో నా కళ్లు చెరువులవుతూ..
కుటుంబానికి పవిత్రతను ఆపాదిస్తూ..
అమ్మనాన్నలకు గర్వకారణంగా నిలుస్తూ..
పోరుగింటి వారికి ఈర్ష్యాజనకంగా..
తమకు అపురూప గర్వకారణంగా..
నిలుస్తాయి తోబుట్టువుల బంధాలు
పవిత్ర ప్రేమలకు అవే నిలువెత్తు సాలు !

**- మధుపాళీ, 9949700037**

# భారత్‌లో హోమియోపతి వైద్యానికి ఆదరణ


## మెట్రో తెలంగాణ చావడి




ప్రజారోగ్య పరిరక్షణలో హోమియోపతి వైద్య విధానాలను వ్యాప్తి చేయడానికి, హోమియో వైద్య అభివృద్ధికి, సవాళ్లను అధిగమించడానికి, సాధారణం ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 10 ఏప్రిల్‌న "ప్రపంచ హోమియోపతి దినోత్సవం" నిర్వహించకపోవడం ఆనవాయితీగా మారింది. హోమియో వైద్య వ్యవస్థాపకుడు, పితామహుడు అయిన డా క్రిస్టియన్ శామ్యూల్ హానిమాన్ జన్మదినం 10 ఏప్రిల్ 1755 సందర్భంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం నిర్వహించడం కొనసాగుతున్నది. ప్రకృతి ప్రసాదించే మొక్కలు, ఖనిజాలు, జంతువుల నుంచి సేకరించిన ఔషధాలతో వ్యాధులకు హోమియో చికిత్సలు చేస్తారు.




హోమియోపతి వైద్య విధానానికి ప్రధాన సూత్రంగా "లైక్ లౌస్ లైక్" అనే భావాన్ని తీసుకుంటారు. హోమియోపతి అనగా హోమియో (ఒకే రకమైన), పతోస్ (వ్యాధి) అనే గ్రీక్ భాష అర్థాలు ఉన్నాయి. నినిభారతంలో హోమియోపతికి ప్రజాదరణ: హోమియోపతి వైద్య విధానం భారతంలో 1973లో ప్రభుత్వ గుర్తింపుతో బహుళ ప్రచారం పొందడం, 2014 తర్వాత అల్లోపతి వైద్యంతో పాటు "ఆయుష్ (ఆయుర్వేద, యోగా, యునానీ, సిద్ధ యోగా, నాచురోపతి, హోమియోపతి)" అంత్రికదత్వ శాఖను ప్రారంభించి హోమియో వైద్య విధానానికి పట్టం కట్టడం జరిగింది. శరీర వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తూ వ్యాధి మూలాలను కనుగొని ఔషధ చికిత్సను చేయడం, ఎలాంటి ఔషధ దుష్ప్రభావాలు లేకుండా ఉండడం హోమియో ప్రత్యేకతగా తీసుకోవాలి. మన దేశంలో అనేక అనేక హోమియో వైద్య కళాశాలలు, హోమియో ఆసుపత్రులు ప్రారంభించడం జరుగుతున్నది. హోమియోపతి వైద్యం ద్వారా చర్మ, జీర్ణకోశ, ఎలర్జీ, మైగ్రెయిన్, మానసిక ఒత్తిడి, కీళ్ల నొప్పులు, నీరసం, రుతుస్రావం ముందు అనారోగ్యం, దీర్ఘకాలిక అలసట, అస్తమా, వినికిడి రోగాలు, బిపీ, జలుబు లాంటి వ్యాధులకు సమర్థవంతంగా చికిత్సలు చేస్తారు. దేశవ్యాప్తంగా 100 మిలియన్ల ప్రజలు హోమియో చికిత్సలు పొందుతుండగా, 2 లక్షల హోమియో డాక్టర్లు సేవలు అందిస్తూ, ప్రతి ఏట 12,000 మంది వైద్యులు హోమియో రంగంలోకి అడుగిడుతున్నారు. ప్రపంచ హోమియో దినం రోజుల హోమియో వైద్య శిబిరాలు, సెమినార్లు, సింపోజియాలు, కార్యశాలలు, హోమియో




వైద్యులను సన్మానించడం లాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ప్రపంచ హోమియోపతి దినోత్సవం-2026 ఇతివృత్తంగా "హోమియోపతితో సామరస్యం - హద్దులు దాటి వైద్యం చేయడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. సహజమైన, సరళమైన, సురక్షితమైన, ప్రభావితమైన హోమియోపతితో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా రోగం మూలలను కనుగొని స్వస్థత చేకూర్చుతున్న ప్రపంచ హోమియోపతి వైద్యులకు, హోమియో వైద్యం పొందుతున్న రోగులకు ప్రపంచ హోమియోపతి దినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

## మెట్రో ఇలవేల్పు



# కృష్ణుని బాల్యాన్ని వర్ణించే పుణ్యక్షేత్రం

చిత్తూరు జిల్లా, కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ప్రసిద్ధమైన పుణ్య క్షేత్రం. తిరుపతికి సమీపంలో ఉన్నందున సాధారణంగా తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చిన యాత్రికులందరు వేణుగోపాల స్వామి ఆలయాన్ని కూడా సందర్శిస్తుంటారు. అతి ప్రాచీనమైన ఈ వేణుగోపాల స్వామి ఆలయం.

శ్రీకృష్ణుని బాల్యాన్ని వర్ణించే పుణ్యక్షేత్రం

ఉత్తర భారతంతో పోలిస్తే దక్షిణ భారతంలో శ్రీకృష్ణునికి ఆలయాలు తక్కువగా ఉంటాయి. దక్షిణ భారతంలో శ్రీకృష్ణుని ఎక్కువగా సంతాన వేణుగోపాల స్వామిగా ఆరాధిస్తుంటారు. కృష్ణాజిల్లా హంసలదీవిలో కూడా ఒక పురాతన సంతాన వేణుగోపాల స్వామి ఆలయం ఉంది. అలాగే తిరుపతి నుంచి 58 కి.మీ.ల. దూరంలో, పుత్తూరు నుంచి 12 కి.మీ.ల దూరంలో ఉన్న కార్వేటి నగరంలో కూడా ప్రసిద్ధమైన, అతి ప్రాచీనమైన వేణుగోపాల స్వామి ఆలయం ఉంది. శ్రీకృష్ణుని బాల్యాన్ని వర్ణించే ఈ ఆలయం గొప్ప పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది.

ఏకశిలా నగరం

ఏకశిలతో నిర్మించిన ఈ అద్భుతమైన ఆలయం అత్యంత పురాతనమైనది. ఈ క్షేత్రంలో శ్రీ మహావిష్ణువు దశావతారాల్లో తొమ్మిదో అవతారమైన శ్రీకృష్ణుడు కొలువుతీరి ఉన్నాడు.

ఆలయ చరిత్ర

400 ఏళ్లకు పైబడిన పురాతనమైన కార్వేటి నగరం వేణుగోపాల స్వామి ఆలయాన్ని నారాయణవనం పాలకులైన వెంకట రాజ వంశానికి చెందిన రాజు వెంకట పెరుమాళ్ నిర్మించారని ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఆలయం తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఉంది. ఆలయంలో జరిగే అన్ని ఉత్సవాలు టీటీడీ అధికారికంగా నిర్వహిస్తుంది.


కార్వేటి నగరం వేణుగోపాల స్వామి ఆలయం ఐదంతస్థుల రాజ గోపురంతో తూర్పు అభిముఖంగా ఉంటుంది. ప్రధాన గర్భాలయంపై ఉన్న రాజగోపురం లో నుంచి ఆలయంలోకి ప్రవేశించాక బలిపీఠం, ధ్వజస్థంబము, గరుడాళ్వార్ దర్శనమిస్తాయి. ఆలయంలో ప్రధానంగా గర్భగుడి, అంతరాలయం, మహామండపం ఉంటాయి.

సంతాన వేణుగోపాల స్వామి

గర్భాలయంలో శ్రీ కృష్ణుడు సంతాన వేణుగోపాల స్వామిగా వేణువు ధరించి, పట్టమహిషులైన రుక్మిణి, సత్యభామ సమేతంగా దర్శనమిస్తాడు. ఈ విగ్రహాలను తిరుపతి సమీపంలోని నారాయణవనం దేవాలయం నుంచి తీసుకువచ్చారు. ఆలయ ప్రాంగణంలో శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, ఆంజనేయుడు, పార్థసారథి, రేణుకా పరమేశ్వరి, అవనాక్షమ్మల ఉపాలయాలు కూడా దర్శించుకోవచ్చు. శ్రీకృష్ణుని పాదాల చెంత వెన్నకుండను కూడా దర్శించుకోవచ్చు.

వేణుగోపాలునికి సారంగపాణి కీర్తనాభిషేకం

సుమారు 18 వ శతాబ్దానికి చెందిన సారంగపాణి అనే తెలుగు కవి వేణుగోపాలుని కీర్తిస్తూ పద సంప్రదాయంలో అనేక కీర్తనలు రచించారు. ఆయన రాసిన దాదాపు 200 పాటలు నేటికీ ముద్రణ రూపంలో ఉన్నాయి.ఆలయ ప్రాంగణంలో స్కంద పుష్కరిణి పేరుతో పవిత్ర తీర్థం ఉంది. వేణుగోపాలుని దర్శనానికి వచ్చే భక్తులు ముందుగా స్కంద పుష్కరిణిలో స్నానం ఆచరించి స్వామి దర్శనానికి వెళ్లడం ఆలయ సంప్రదాయం. అలాగే స్వామివారి అభిషేకాల కోసం ఆలయం పక్కనే ఒక మెట్ల బావి కూడా ఉంది.కార్వేటి నగరం వేణుగోపాల స్వామి ఆలయంలో వైఖానస ఆగమ ప్రకారం నిత్య పూజలు జరుగుతాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ ఇక్కడ అత్యంత



వైభవంగా జరుగుతుంది. జన్మాష్టమి సందర్భంగా జరిగే ఉట్లోత్సవంలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొంటారు. అలాగే స్వామి వారికి వార్షిక బ్రహ్మోత్సవాలు, వార్షిక వసంతోత్సవాలు కూడా వైభవంగా జరుగుతాయి. వైకుంఠ ఏకాదశి రోజు ఉత్తరద్వార దర్శనం కూడా ఉంటుంది. ఇక ఉగాది, సంక్రాంతి పండుగలు వేడుకగా జరుగుతాయి.కార్వేటినగరం వేణుగోపాలస్వామి ఆలయంలో ఏప్రిల్ 8, బుధవారం నుంచి ఏప్రిల్ 10, శుక్రవారం వరకు వసంతోత్సవాలు వేడుకగా జరుగుతాయి. వసంతోత్సవం వసంత ఋతువు మాదిరిగానే ఏడాదికి ఒక్కసారి మాత్రమే వస్తుంది. వేణుగోపాలునికి ఏడాదికి ఒక్కసారి చైత్ర మాసంలో జరిగే ఉత్సవాలు వసంతోత్సవాలు.

వసంత ఋతువు ఆగమనంతో చెట్లన్నీ చిగురించి ఫల పుష్పాదులతో శోభాయమానంగా ఉంటాయి. అందుకు నిదర్శనంగా స్వామికి వసంతోత్సవాల్లో తొలిరోజు పుష్పాలంకరణ సేవ చేస్తారు. వివిధ రకాల, విభిన్న వర్ణాల పూలతో జరిగే ఈ ఉత్సవం పరిమళభరితమైన పర్వం.

వసంతోత్సవాల్లో రెండవ రోజు జరిగే ఉత్సవం స్నపన తిరుమంజనం. పాలు, పెరుగు, తేనే, చందనం తదితర ద్రవ్యాలతో వేణుగోపాలునికి విశేష అభిషేకం జరుపుతారు. కన్నుల పండుగగా సాగే ఈ ఉత్సవాన్ని చూడడం పూర్వజన్మ సుకృతం.

వసంతోత్సవాల్లో చివరి రోజు, మూడో రోజు జరిగే సేవ ఉంజల్ సేవ. వేణుగోపాలుని, రుక్మిణి సత్యభామ సమేతంగా ఉయ్యాలపై ఆశీనులు చేసి సంబరంగా నిర్వహించే వేడుకయే ఉంజల్ సేవ. ఈ వసంతోత్సవ శోభ చదివితేనే వింటేనే కాదు. కళ్లారా చూడటంలోనే జన్మ సాఫల్యత ఉంది.

కార్వేటి నగరం వేణుగోపాల స్వామిని దర్శించి పూజిస్తే చింతలు, సమస్యలు తొలగుతాయని, సంతాన భాగ్యం కలుగుతుందని విశ్వాసం.

రానున్న వేణుగోపాలుని వసంతోత్సవాలలో మనం కూడా పాల్గొని చరితార్థులమవుదాం.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆరోగ్య వారోత్సవాలు

### జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్

నాగర్ కర్నూల్ (మెట్రో న్యూస్:ఏప్రిల్ 9) చేయి చేయి కలుపుదాం హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టి నిర్మూలిద్దాం, అని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీలో (రెడ్ రన్) అందరిచే డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవి కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం జెండా ఊపి రెడ్ రన్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా,డిఎంహెచ్ఓ మాట్లాడుతూ, హెచ్ ఐవి వ్యాప్తి, నివారణ, చికిత్స గురించి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని క్షేత్ర సహాయ సిబ్బందికి సూచించారు. అవకాశం ఉన్నచోట ప్రతి సమావేశంలో హెచ్ఐవి నివారణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. హెచ్ఐవి పరీక్ష ఫలితాలు గోప్యంగా ఉంచుతామని, ఎవరికైనా అనుమానం వస్తే ఆలస్యం చేయకుండా వెంటనే దగ్గరలోని ఆరోగ్య



కేంద్రాల్లో పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు. పాత కలెక్టరేట్ ఆఫీస్ నుండి ఎయిడ్స్ ర్యాలీని ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలోని మైత్రి క్లినిక్ లో 10 మంది ట్రాన్స్ జెండర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్లో ఉన్న 6 మంది ఖైదీలకు సుఖ వ్యాధులైన హెచ్ఐవి, హెపటైటిస్ బి & సి, సిఫిలిస్ కొరకు రక్త పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి జి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ ఉషారాణి, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రవి శంకర్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ రఫీక్, డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ వాణి, డాక్టర్ సృజన, నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, దిశా సిపిఎం రమేష్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, పర్యవేక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు

## అమరచింత కు ఎంపీ డీకే అరుణ రాక



అమరచింత మండలానికి ఎంపీ డీకే అరుణమ్మ విచ్చేయుచున్నారు పెద్ద చెరువు పునరుద్ధరణ కోసం ఆమె నిధుల నుండి ీావీ=ఖు 2.0 పథకం ద్వారా 3.14 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు పూజా కార్యక్రమానికి ఎంపీడీకే అరుణమ్మ విచ్చేయుచున్నట్లు డాక్టర్ మంగ లావణ్య తెలిపారు ఈ కార్యక్రమం బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడును ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.



మెట్రో న్యూస్ అచ్చంపేట (ఏప్రిల్ 9):అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం రాయల గండి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 38లక్షల 15వేల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్నట్టువంటి అదనపు తరగతి గదుల నిర్మాణానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. అనంతరం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ మ్మెల్యే మాట్లాడుతూకస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో బంగారు భవిత 'ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు.మెరుగైన సమాజానికి పునాదని పేదరికం కారణంగా వారు చదువు వదిలేయకూడదని. తమ జీవితాలను అంధకారం చేసుకోకూడదని ' అనే సంకల్పంతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు) అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలి

### - టీయూసిఐ

నారాయణపేట: ఏప్రిల్ 8 (మెట్రో న్యూస్) జిల్లా లోని గ్రామపంచాయతీ లలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులను కొన్ని గ్రామాలలో అక్రమ తొలగింపులకు గ్రామ పాలకవర్గం పూనుకుంటున్నదనీ ఇట్టి అక్రమ తొలగింపులు సారికాదని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసిఐ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎదిరింటి నర్సింలు, బోయిన్ పల్లి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో టియుసిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణా గ్రామా లలో కొత్త పాలకవర్గం కొలువుదీరిన తరువాత సర్పంచ్ లు మొదటగా గ్రామ పంచాయతీ కార్మికులనే టార్గెట్ చేశారన్నారు. మా బంధువులు కాదని, మా కులం



కాదని, మా పార్టీ కాదని, మేము చెపితే వినడం లేదని, లేదా మాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడని ఇలా ఏదో ఒక కారణాలు చెప్పి కార్మికులను అక్రమంగా తొలగిస్తున్నారు. ఇది సరైనది కాదన్నారు. ఒక కార్మికుడు గత 18 సంవత్సరాల నుండి 350 రూపాయలకే పనిచేస్తూ నేడు అది కాస్త పెరిగి 9500 రూపాయలు అయ్యింది అన్నారు. అంటే ఇన్ని రోజులు కార్మికుడు చాలీ చాలని వేతనం తోనే బ్రతుకీడుస్తున్నాడు అన్నారు. ప్రతి నిమిషం ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని శుభ్రం చేయడం లో ముందు ఉంటున్నారు. నేడు "పిచ్చుక మీద బ్రాహ్మస్త్రం ప్రయోగించినట్టు " కార్మికుల మీద సర్పంచ్ అధికారం ఉపయోగించి తొలగిస్తున్నారు. ఇది సరి కాదు అన్నారు. ఈ తొలగింపుల పై కలెక్టర్ గారు కలుగచేసుకొని ఆపాలన్నారు.

ఈ ధర్నా కార్యక్రమం లో టీ యూ సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి. నర్సింహా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎదిరింటి నర్సిములు తదితరులు ప్రసంగించారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెల్లి ఏ ఓ గారికి వినతిపత్రం ఇచ్చారు.

ధర్నా లో జిల్లా లోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు వెంకటయ్య, జయరాం, ఎర్రన్న, ఒడెప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల వద్ద పటిష్ట భద్రత.. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



మెట్రో న్యూస్ నారాయణపేటజిల్లా కేంద్రంలో ఈ వీ ఎంలు భద్ర పరిచిన గోదాము పటిష్ట భద్రత మధ్య ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ఈ వీఎం గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను తో కలిసి కలెక్టర్ ప్రతీక్ జైన్,పరిశీలించారు. సీసీ కెమెరాల,భద్రతా, పోలీసుల బందోబస్తు ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈ వీ ఎం గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పించడంజరుగుతుందని చెప్పారు. అందులో భాగంగానే గురువారం నెలవారి తనిఖీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారినిలు జయసుధ, రాణి దేవి పాల్గొన్నారు.

### బి ఆర్ ఎస్ లో చేరిన బిజెపి నాయకుడు నాగరాజ్



మెట్రో న్యూస్ నారాయణపేట రూరల్ ఏప్రిల్ 8: నారాయణపేట జిల్లా కృష్ణ మండలం బిజెపి సీనియర్ నాయకులు నగరాజ్ కులకర్ని బుధవారం మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కులకర్ణికిబిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆహ్వానించారు.ఈ కార్య క్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్,కుసుమూర్తి సర్పంచ్ మోనేష్ ,మాజీశివప్ప,నాగరాజ్,అన్వర్ హుస్సేన్, మన్నన్,తదితరులు పాల్గొన్నారు

### కొల్లాపూర్ నూతన సిఐగా శంకర్ అభినందించిన ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్



నాగర్ కర్నూల్ (మెట్రో న్యూస్:ఏప్రిల్ 9) కొల్లాపూర్ పట్టణ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన శంకర్. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. గత రెండు సంవత్సరాలుగా అమ్రాబాద్ సిఐ గా పని చేసిన శంకర్ బదిలీపై కొల్లాపూర్ నూతన సిఐగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించి మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ను, జిల్లా పోలీస్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కొల్లాపూర్ సిఐ శంకర్ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, కొల్లాపూర్ పట్టణంలో నేర నివారణకు కృషి చేస్తానని, నేరస్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటానని శాంతిభద్రతలను కాపాడడంలో సహకరిస్తానని, ప్రజల సమస్యలను నెరవేర్చడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని తెలిపారు.


## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135 వ జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

### దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కషాపొగు జాన్



జోగులమ్మ గద్వాల జిల్లా ఏప్రిల్ 9 ( మెట్రో న్యూస్) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సామాజిక కార్యక్రమాలు ప్రతి జిల్లాలో ప్రతి మండలంలో నిర్వహించాలని దళిత జర్నలిస్టు ఫోరం కుటుంబ సభ్యులకు ప్రకటనలో తెలియజేసిన దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్క దళిత జర్నలిస్టు అంబేద్కర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించాలని కోరడం జరిగింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాలని వారు పిలుపునిచ్చారు సమ సమాజ నిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు ఐక్యరాజ్యసమితి సింబల్ ఆఫ్ నాలెడ్జిగా గుర్తించారని వారన్నారు ఇటువంటి మహానుభావుని జయంతి ని మనం ఘనంగా నిర్వహించాలని వారి సందర్భంగా దళిత జర్నలిస్టులకు పిలుపునివ్వడం జరిగింది.

### బస్తీ దవాఖానలో ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ ప్రియాంక.



గద్వాల టౌన్ ఏప్రిల్ 9 (మెట్రో న్యూస్(రాంనగర్ బస్తీ దవాఖానలో ఉత్తమ సేవలు అందించిన డాక్టర్ ప్రియాంకను ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 07-04-2026 సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా బెస్ట్ మెడికల్ ఆఫీసర్‌గా సత్కరించారు.మరియు గట్టు పిహెచ్‌సీకి చెందిన నందకిషోర్,సాలమ్మలకు కూడా ప్రశంసలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సంధ్యా కిరణమై జిల్లా కార్యాలయంలో డాక్టర్ ప్రియాంకను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ రాజు,డాక్టర్ ప్రసూన,డాక్టర్ అస్గర్ అలీ,ఆఫీస్ సూపరింటెండెంట్ ముని ప్రసాద్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది కే మధుసూదన్ రెడ్డి,వరలక్ష్మి,శివన్న శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు.

మెట్రో న్యూస్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో,కొనసాగుతున్నాయి. లక్ష్మీనగర్ కాలనీలోని,ఎస్సీకార్పొరేషన్‌కు చెందిన సర్వే నంబర్లు 247, 250లో ఉన్న సుమారు 5 ఎకరాలు 30 గుంటల భూమిలో కొంతమంది తప్పుడు ధ్రువపత్రాలతో అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేసి, ఎస్సీ కార్పొరేషన్ భూములను రక్షించాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా అంబేద్కర్ కళాభవన్ ప్రాంగణంలో ఉర్దూ ఘర్ నిర్మాణం చేపట్టడంపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ఇప్పటికే ఇతర స్థలాలు ఉన్న నేపథ్యంలో, ఎస్సీలకు సంబంధించిన ఈ ప్రదేశంలో నిర్మాణం ఎందుకు చేపడుతున్నారో స్పష్టం చేయాలని కోరారు. సంబంధిత స్థలాన్ని ఖాళీ చేసి ఎస్సీలకు వదిలివేయాలని మైనారిటీ ప్రతినిధులను కోరారు.ఈ సమస్యపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమకు మద్దతు ఇవ్వాలని,




రెవెన్యూ యంత్రాంగం మరియు జిల్లా అధికారులు తక్షణం స్పందించి న్యాయం చేయాలని దళిత సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు దీక్షలను కొనసాగి స్తామని,వారుహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాపగళ్ళ కొండయ్య, మైలారం శ్రీరాములు,బండారు రాములు (మూసాపేట), ఎం.సురేందర్, బొక్కిరాములు (హన్వాడ), అల్లిపూర్ రామచందర్, గోపనపల్లి రాచూరి వెంకటేష్, కరివేన కాన్సిరాం, జాంపల్లి నాగరాజ్, గాజులపేట ఉదయ్ కిరణ్, ఇప్పలపల్లి బాలకృష్ణ, కొత్తపేట ఆంజనేయులు, కొత్తపేట గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనారిటీ సోదరీమణులు

మెట్రో న్యూస్ మహబూబ్‌నగర్ టౌన్ జిల్లాకేంద్రంలోని,డీసీసీకార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 200 మంది,మైనారిటీసోదరీమణులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ టీపీసీసీ జనరల్ సెక్రటరీ (మైనారిటీ) ఉజ్మా షాకిర్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సమానత్వం, న్యాయం, సాధికారత కోసం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పేదలు, బలహీన వర్గాలు, ముఖ్యంగా మైనారిటీ మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందనిపేర్కొన్నారు.మైనారిటీ సంక్షేమం కోసం విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం, స్కాలర్‌షిప్‌లు, విద్యాసంస్థల బలోపేతం, స్వయం ఉపాధి పథకాల ద్వారా సమాన అవకాశాలను అందిస్తున్నామని చెప్పారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, స్వయం సహాయక సంఘాలు, నైపుణ్యాభివృద్ధి,కార్యక్రమాలు, బాలికల విద్యకు ప్రోత్సాహకాలు, భద్రతా చర్యలు, చట్టపరమైన సహాయం మరియు రాజకీయాల్లో నాయకత్వ అవకాశాలను,కల్పిస్తున్నామని వివరించారు."ఒక మహిళ బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది, కుటుంబం బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుంది" అని పేర్కొంటూ, పార్టీలో చేరిన మహిళలకు కాంగ్రెస్





ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని, సమానత్వం మరియు అభివృద్ధిపై ఆధారపడిన సమాజ నిర్మాణానికి అందరం కలిసి పనిచేయాలని,పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫయాజ్, అవేజ్, డీసీసీ జనరల్ సెక్రటరీ పరమేష్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు రాములు యాదవ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఎయిడ్స్ అవగాహన ర్యాలీ.



గద్వాల ఏప్రిల్ 9 .( మెట్రో న్యూస్(గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జెండా ఊపి ప్రారంభించిన ఈ ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుంచి కృష్ణవేణి చౌరస్తా వరకు సాగింది.వైద్యులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ వల్ల ఎయిడ్స్ వస్తుందని, అసురక్షిత లైంగిక సంబంధాలు, సంక్రమిత సూదులు,స్క్రీనింగ్ చేయని రక్తం ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్ మై,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిరా,ప్రోగ్రాం అధికారి రాజు,వైద్యాధికారులు, డాక్టర్లు,వైద్య సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల కల సాకారం

పెద్ద కొత్తపల్లి, మెట్రో న్యూస్ : పెద్దకొత్తపల్లి మండలంలోని నల్లమల అటవీ ప్రాంత గిరిజన గ్రామమైన చంద్రబండ తండాలో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రేషన్ సౌకర్యం చివరికి అందుబాటులోకి వచ్చింది. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో గ్రామ సర్పంచ్ కేశావత్ చిట్టి శంకర్ నాయక్, ఉప సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఈ దుకాణాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామ ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు రేషన్ బియ్యం కోసం మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది.కార్యక్రమానికి గ్రామ పరిపాలనా అధికారి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి మహేష్, మారేడుమాన్ దిన్నె సర్పంచ్ పాత్లావత్ లాలి బాలు నాయక్ గ్రామ నాయకులు, వార్డు సభ్యులు మూడావత్ శంకరమ్మ, హన్మంతు నాయక్, జరుపుల బుట్టితారు నాయక్, కేతావత్ గేమ్యా నాయక్, మూడావత్ పీర్యా నాయక్, కోడావత్ సోమ్లా నాయక్, మూడావత్ బాలు నాయక్, కేతావత్ భాస్కర్ నాయక్, కేతావత్ లాల్యా నాయక్, కేతావత్ వేణుగోపాల్, కోడావత్ రాంలాల్ నాయక్, కాట్రావత్ గోపి నాయక్, రాంసింగ్ నాయక్ తదితరులు, గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెట్రో

జిల్లాలు
సూర్యాపేట
నల్గొండ
యాదాద్రి భువనగిరి

6

# ఉమ్మడి నల్గొండ

హైదరాబాద్ శుక్రవారం ఏప్రిల్ 10 2026


### పరెడ్డిగూడెంలో కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



మెట్రో న్యూస్,( ఏప్రిల్ 9) గరిడేపల్లి:పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచ్ కేతేపల్లి నర్సయ్య అన్నారు. గురువారం పరెడ్డిగూడెం గ్రామంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన కేతేపల్లి పావనికి కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ,1,00,116/-చెక్కును, అలాగే అనారోగ్య కారణాలతో చికిత్స పొందిన అమరారపు సైదులుకు మంజూరైన రూ. 46,000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఈ సందర్భంగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో దోహదపడుతుందని, అలాగే ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల మల్లారెడ్డి, వార్డు మెంబర్ ఇంజమూరి పున్నమ్మ మరియు ఇతర గ్రామ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### క్రషర్ మైనింగ్ లతో ఊర్లో టిప్పర్లు హెవీ కంకర వేసుకుని మొత్తం రోడ్డు మీదనే పడేసుకుంటూ వెళుతున్నాయి జర సూడుండ్రీ సార్ల్.



బీబీనగర్ మెట్రో న్యూస్ : బీబీనగర్ మండల కేంద్రం లో కొండమడుగు గ్రామ ప్రజలు భయంతో సెక్రెటరీకి పాలక వర్గానికి వివిధ మాధ్యమాల సోషల్ మీడియాల గ్రూప్ లలో విన్నవించుకుంటున్నారు తీరు మన ఊర్లో టిప్పర్లు హెవీ కంకర వేసుకుని మొత్తం రోడ్డు మీదనే పడేసుకుంటూ వెళుతున్నాయి దాదాపుగా అంబేద్కర్ స్టాచ్యూ నుంచి మదర్ తెరిసా స్కూల్ వరకు వన్ సైడ్ మొత్తం కంగారు పడి ఉంది అలా ఉంటే స్కూల్ వెళ్లే పిల్లలకు పిల్లలను తీసుకువెళ్లే పేరెంట్స్ కి జాబుకు వెళ్లే కొండమడుగు వాళ్లకు చాలా ఇబ్బంది జరుగుతుంది. మన మోటర్ వాహనాలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నాయి కాబట్టి తక్షణమే చర్యలు తీసుకోవాలి టిప్పర్ లో కంకరను తీసుకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని టిప్పర్ల యజమాన్యానికిహోహో రోడ్డు రవానాశాఖ అధికారులైన పట్టించు కోవాలనిహోమా ఊరిలో ప్రమాదాలు గతంలో జరిగాయని ఇప్పటికైనా మా మేజర్ గ్రామ పంచాయతీ పై ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు జర సూడుండ్రీ సార్ల్ అంటూ రోడ్డ్ పైన పడిన కంకర ఫోటోలు తీసినవి చూపిస్తూ గ్రామ ప్రజలు అవేదనతో విన్నపాలు..

### మంత్రి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

మెట్రో న్యూస్(ఏప్రిల్ 9) హుజూర్ నగర్ ప్రతినిధి: హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోరెండో వార్డుకు చెందిన జక్కుల కల్యాణికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 45 వేల రూపాయల విలువగల చెక్కును గురువారం హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, రెండో వార్డ్ కౌన్సిలర్ కోడి జ్యోతి ఉపేందర్ యాదవ్ చేతుల మీదుగా అందజేసి మాట్లాడారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి వైద్యానికి సంబంధించిన సహాయం అందజేయుటలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి, స్థానిక శాసన సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల అమర్నాథ్ రెడ్డి, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మేలు జరిగేలా చూడాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

మెట్రో న్యూస్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మేలు జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట రూరల్ మండలం ఎర్కారం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తో కలిసి కలెక్టర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తదుపరి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 281 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, వడ్ల మిల్లులను కూడ గుర్తించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రావచ్చని, ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బేసిక్ మౌలిక సదుపాయాలైన వేయింగ్ మిషన్లు, మాయిశ్చరైజింగ్ మిషన్లు, త్రాగునీరు, టెంట్లు, వర్షాలు వస్తే అత్యవసరం పరిస్థితులలో టార్బలిన్ పట్టాలు, ట్యాజింగ్ మిషన్లు, సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలలో కాలిబర్ స్కేల్స్ ఏర్పాటు చేశామని, 2,3 మండలాలకు కలిపి ఒక ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ను ఏర్పాటు చేశామని ,



జిల్లాస్థాయిలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని దీనిని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ జిల్లాస్థాయిలో ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తారని అలాగే మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు కమిటీని ఏర్పాటు చేశామని వీరు ఆయా మండలాల పరిధిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తారని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే కాంటాలు వేయాలని సూచించారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులను ముందుగానే అప్రమత్తం చేయాలని తెలిపారు. ఆలస్యం లేకుండా 2ఉ3 రోజుల్లో వరి ధాన్యానికి కాంటాలు పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్ అధికారులను కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారులు మోహన్ బాబు, శ్రీధర్, జిల్లా కోపరేటివ్ అధికారి ప్రవీణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డైరెక్టర్ అబ్దుల్ రహీం, పిఎసిఎస్ సీఈఓ శ్యాంసుందర్ రెడ్డి, వెన్న వెంకట్ రెడ్డి, సింగారం వీరయ్య, పాల్వాయి వెంకటేష్, నాగరాజు, నవ కాంత్, వేణు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి సాంస్కృతిక సేన యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఎన్నిక

భువనగిరి మెట్రో న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా కమిటీని టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశానుసారంగా నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది నూతన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా పోలేపల్లి నరసింహ ఉపాధ్యక్షులుగా మార్గం సత్తయ్య పిట్టల శీను ప్రధాన కార్యదర్శిగా కందుకూరి అంజయ్య ప్రచార కార్యదర్శిగా స్వరూపంగా గణేష్ సంయుక్త కార్యదర్శిగా బూడిద కిషన్ కోశాధికారిగా కూచుమల్ల కుమార్ గౌరవ అధ్యక్షులుగా మల్ల వెంకటేశం మరియు మహిళా అధ్యక్షురాలుగా తాళ్లపల్లి దివ్య ను ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పోలేపల్లి నరసింహ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు



సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించి కళాకారుల బ్రతుకుల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు ఇట్టి కార్యక్రమంలో కళాకారులు బాలస్వామి పాండాల ప్రవీణ్ మహేష్ జాన్ రెడ్డి సగ్గు మణికంఠ బాలమణి కనుకుంట్ల పుష్ప తదితరులు పాల్గొన్నారు

### పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ,మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి మెట్రో న్యూస్ ;భువనగిరి పట్టణంలోనిహహనుమాన్ వాడ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో అందిస్తున్న మౌలిక వసతులు, బోధన విధానం, ఉపాధ్యాయుల హాజరు, తరగతి గదులను, డార్మెటరీ హాల్ తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. అలాగే భోజన శాలను పరిశీలించి, ఆహారం నాణ్యత, వంటశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రధానంగాహానాణ్యతను పరీక్షించి, వంట సామాగ్రి, సరుకులు, బియ్యం తదితరాలను తనిఖీ చేసి, గడువు తేదీలను సరిచూసుకోవాలన్నారు .పాఠశాల లోని పరిసర ప్రాంతాలు పరిశీలిస్తూ పరిసరాలు, తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే విద్యార్థులలో పాఠ్యాంశాలపై అవగాహన పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని సూచించారు.పట్టుదలతో కష్టపడి చదివిహా ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భారీ ర్యాలీతో అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు



మెట్రో న్యూస్,(ఏప్రిల్ 14)నేరేడుచర్ల: సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ రాపోలు నవీన్ కుమార్ తెలిపారు.ఈనెల 14వ తేదీన జరగనున్న జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గురువారం నేరేడుచర్లలో గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఏప్రిల్ 14 ఉదయం 10 గంటలకు ఎమ్మార్వో కార్యాలయం నుంచి భారీ ర్యాలీ ప్రారంభమవుతుందని తెలిపారు.అంబేద్కర్ వేషధారణలో కళాకారుడు గుర్రపు బగ్గిపై పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చెప్పారు.వందలాది వాహనాలు,కోలాట దళాలు,డప్పు దళాలు,ఎన్సీసీ విద్యార్థుల ప్రదర్శనలు,సన్నాయి మేళాలు,విచిత్ర వేషధారణలతో ర్యాలీ సాగనుందని వివరించారు.నేరేడుచర్ల,పాలకవీడు,గరిడేపల్లి మండలాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీలు,స్వచ్ఛంద సంస్థలు,బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ సంఘాలు,ఉద్యోగులు,ఉపాధ్యాయులు,వ్యాపారులు,విద్యార్థి,యువ జన,మహిళా సంఘాల సభ్యులు భారీగా పాల్గొననున్నారని తెలిపారు.ర్యాలీ అనంతరం పట్టణం లోని రామిరెడ్డి హాస్పిటల్ సమీపంలోని ఖాళీ స్థలంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఈ సభలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,మాజీ ప్రజాప్రతినిధులు,సర్పంచులు పాల్గొని ప్రసంగించనున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు,పెరుమాళ్ల సతీష్,కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు,ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఆవిరెండ్ల నాగేందర్,రామ్ సైదులు,తక్కెళ్ల నాగార్జున,కొమ్రరాజు వెంకట్,సురేష్ బాబు,నందిపాటి నరహరి,నవీన్ పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కై విస్తృత అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

మెట్రో న్యూస్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి: ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారం కార్యక్రమంలో 4వ రోజు ఎయిడ్స్ అవేర్నెస్ ప్రివెన్షన్ క్యాంపెయిన్ డే, రెడ్ రన్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సూర్యాపేట వద్ద జెండా ఊపి ప్రారంభించి, స్థానిక ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, సూర్యాపేట వరకు అనుసరించారు. ర్యాలీ సందర్భంగా "ఎయిడ్స్పై అవగాహన ఉ జీవన రక్షణ", "సురక్షిత జీవితం ఉ ఆరోగ్య భవిష్యత్తు" వంటి నినాదాలతో ప్రజలకు సందేశాలు అందించారు. బ్యానర్లు, పాంప్లెట్ల ద్వారా వ్యాధి నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు.తదుపరి కలెక్టర్ మాట్లాడుతూహెచ్ ఐవీ, ఎయిడ్స్ పై సరైన అవగాహన కల్పించి వ్యాధి వ్యాప్తి విధానాలైన రక్త మార్పిడి, సూదులు/సిరంజీలు, తల్లి నుండి పిల్లకు సోకకుండా గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా హెచ్ ఐవీ పరీక్షలు చేసుకోవాలని సమాజానికి తెలియజేయడం, ఈ విషయాల గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, పారా మెడికల్ సిబ్బంది, ఆశా



కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు విస్తృతముగా అవగాహన కల్పించి వ్యాధి వ్యాప్తి నివారించవలెనని కలెక్టర్ సూచించారు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా,,పెండెం వెంకట రమణ మాట్లాడుతూ హెచ్ ఐవీ/ఎయిడ్స్ అంటూ వ్యాధికాకున్నా, అంటించుకునే వ్యాధి అని అసురక్షిత లైంగిక సంబంధాల వలన సంక్రమించే అవకాశం వున్నదని, నిరోద్ లను వాడుకోవాలని, వ్యాధి వ్యాప్తి నివారణ కొరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించ బడుతున్నవని, సూర్యాపేట, హుజూర్ నగర్ సబ్ జైల్ లో గల ఖైదీ లకు ఏఆర్టీ, హెచ్ ఐవీ/ హెచ్బీ ఉ , టిబీ పరీక్షలు నిర్వహించటం జరుగుతున్నదని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సూర్యాపేట యందు ట్రాన్స్ జెండర్ లకు ప్రత్యేక వైద్య నిపుణులు డా,,గురు రాజ్ నేతృత్వంలో 52 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగినదని, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల శిక్షణార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేశామని అన్నారు.

ఈ కారక్రమశీలో మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, వైస్ చైర్మన్ ఎండి షఫీ ఉల్లా, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, మున్సిపల్ కమీషనర్ హనుమంతరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో డా,,చంద్ర శేఖర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు నాజియా, శ్రీశైలం, శ్రావణి ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్, డా,, శాంత కుమార్,అమూల్య, ప్రణీత్, వాసవి, వార్డ్ కౌన్సిలర్లు రాజేశ్, ఈద ప్రవీణ్, మాణిక్యం అరుణ, ఎస్ఓ పి వీరయ్య, డిప్యూటీ డిఇఎమ్ఓ సంజీవ్ రెడ్డి మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పిల్లల ఆరోగ్య రక్షణే 'పోషణ మాస' లక్ష్యం

**అంగన్వాడీ సూపర్వైజర్ పి. రేవతి**



మెట్రో న్యూస్, (ఏప్రిల్ 09)గరిడేపల్లి:ప్రభుత్వం పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించి, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే ప్రతి ఏటా 'పోషణ పక్వాడా' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అంగన్వాడీ సూపర్వైజర్ పి. రేవతి తెలిపారు. హుజూర్ నగర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ శ్రీ లిఖిత ఆదేశాల మేరకు గురువారం గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామంలో మూడు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ, శిశువుకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా ప్రసవించిన గంటలోపు ముర్రు పాలు తాగించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే, అంగన్వాడీ సేవల నిర్వహణను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిన్న అంగన్వాడీ టీచర్లకు కొత్త మొబైల్ ఫోన్లను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. వీటి ద్వారా అంగన్వాడీ సేవలు, గర్భిణీలు, బాలింతల వివరాల నమోదు మరింత సులభతరం అవుతుందన్నారు.అనంతరం పిల్లల మెదడు వికాసం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, వారికి అంగన్వాడీల ద్వారా బలవర్ధకమైన ఆహారం అందించడమే కాకుండా, స్థానికంగా లభించే పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ యానాల రాజేష్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు మరియు బాలింతలు పాల్గొన్నారు.

# అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అధునాతన నాణ్యమైన వైద్య సేవలు

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్**

**మొరిశెట్టి నివేదిత లక్షాది**

మెట్రో న్యూస్, సూర్యాపేట ప్రతినిధి: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఎంజీ రోడ్ అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అధునాతన నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. జిల్లా కేంద్రంలోని అమర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ని గురువారం హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ అనంతుల అనుష తో



కలిసి ఆమె సందర్శించారు. అనంతరం హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుదూర ప్రాంతాలను హైదరాబాద్, విజయవాడ, వెళ్లకుండా 100 పడకల ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు అనంతుల అనుష మాట్లాడుతూ తమ హాస్పటల్ సర్జన్, న్యూరాలజీ, గైనకాలజిస్ట్, అందుబాటులో ఉన్నాయని, పేద ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాలు అవసరమైన ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత కొన్ని ఏళ్లుగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ శ్రీ రామలింగేశ్వర సహిత త్రిశక్తి, అయ్యప్ప ఆంజనేయ స్వామి దేవాలయంలో అనేక ధార్మికమైన సహాయ సహకారాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. దేవాలయానికి సహకరించే దాతలకు, భక్తులకు హాస్పిటల్లో రాయితీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ చైర్ పర్సన్ రేఖ జీవన్ గౌడ్, జితేందర్ రెడ్డి, డాక్టర్ జి, రాగిణి, డాక్టర్ అఖిల్, డాక్టర్ చంద్రశేఖర్, రెంటాల సతీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న ఖమ్మం నగరంలో మాజీ మంత్రి శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే బీఆర్ఎస్ మినీ ప్లీనరీ సమావేశం

**ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరు.**



ఖమ్మం మెట్రో ఈవినింగ్ ఏప్రిల్ 9:కాంగ్రెస్ వైఫల్యాలపై పార్టీ కేడర్‌కు అవగాహన, చైతన్యం కల్పించడం లక్ష్యం.ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ విజయానికి భవిష్యత్ కార్యాచరణకై దిశానిర్దేశం.రెండున్నరేళ్లలో తిరుగులేని శక్తిగా ఖమ్మంలో బీఆర్ఎస్ ప్రతిపక్షంలోనూ తగ్గని దూకుడు.కాంగ్రెస్ విషానికి బీఆర్ఎస్సే విరుగుడని నమ్ముతున్న ఖమ్మం ప్రజలుప్రజాసమస్యలు ఎక్కడుంటే అక్కడ వాలిపోయి.ప్రభుత్వాన్ని నిలదీస్తున్న బీఆర్ఎస్ ప్రతిపక్షగులాబీ బాస్ కేసీఆర్ రంగంలోకి దిగకుండానే మళ్ళీ ప్రజాకర్షణ శక్తిగా ఎదుగుతున్న బీఆర్ఎస్ప్రభుత్వంపై పోరాడుతున్న ఏకైక పార్టీగా బీఆర్ఎస్ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ ఎండగడుతున్న35% పైగా ఓటు షేర్‌తో పంచాయతీ,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి బీఆర్ఎస్ గట్టి పోటీమళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్న ప్రజలు. 2028 ఎన్నికల్లో గెలుపు లాంఛనమే జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్.

# కులవృత్తుల పరిరక్షణకు ఐక్యంగా పోరాడాలి

**మేర సంఘం సంక్షేమకోసం సిపిఐ నిరంతరం కృషి**
**వృత్తిదారుల సమస్యల పరిష్కారంలో రాజీపడం**
**కులవృత్తుల కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై వుంది**
**వృత్తిదారుల అభ్యున్నతికి కూనంనేని కృషి అభినందనీయం**
**సమిష్టి ఉద్యమాలతోలో హక్కుల సాధన**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం ఆర్ సి (మెట్రో న్యూస్) : కులవృత్తుల పరిరక్షణకు వృత్తిదారులు ఐక్యంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని ప్రగతి నగర్‌లో గల మేర సంఘం కార్యాలయంలో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ..కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలోనూ, బయటా వృత్తిదారుల సమస్యలపై నిరంతరం గళమెత్తుతున్నారని, ఆయన నాయకత్వంలో వృత్తిదారుల అభ్యున్నతికి పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కులవృత్తులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని, రెడీమేడ్ దుస్తుల వెల్లువతో కుట్టుపనిపై ఆధారపడ్డ వేలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించిన మేర కులస్థులు, నేడు ఆధునిక సాంకేతికత అందుబాటులో లేక ఆర్థికంగా వెనుకబడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వీరికి ఆధునిక కుట్టు యంత్రాలు, ఎంబ్రాయిడరీ మెషీన్ల కొనుగోలు కోసం రాయితీతో కూడిన రుణాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ సంస్థల దుస్తులను కుట్టే బాధ్యతను స్థానిక మేర సంఘాలకే అప్పగించడం ద్వారా వారికి ఉపాధి భద్రత కల్పించవచ్చని సూచించారు. మేర కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి దర్జీకి ఉచిత బీమా, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎల్లప్పుడూ వృత్తిదారుల పక్షాన ఉంటుందని, హక్కుల సాధన కోసం చేసే పోరాటాల్లో మేర సంఘానికి వెన్నుదన్నుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మేడిశెట్టి శ్రీనివాస్, యేలేష్, రామగిరి మల్లేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, నాయకులు గెద్దాడు నగేష్, నేరెళ్ల రమేష్, మాచర్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు బండి నర్సింహా, దుర్గయ్య, బొంకూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్లు మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క


మధుర మెట్రో ఈవెనింగ్ ఏప్రిల్ 9:ఈ సందర్భంగా విద్య ప్రాధాన్యత, విద్యార్థుల సంక్షేమం, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక కార్యక్రమాలపై ఆయన వివరించారు. ఆకలితో ఉన్న విద్యార్థి పాఠంపై ఏకాగ్రత చూపలేడనే వాస్తవాన్ని గుర్తించి, జూన్ 2 నుంచి సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, యంగ్ ఇండియా, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు."అక్షరమే నిజమైన ఆయుధం. విద్యతోనే సమాన సమాజ నిర్మాణం సాధ్యం. అంతరాలు లేని ఆదర్శ తెలంగాణకు



చదువే పునాది" అని ఆయన అన్నారు.ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య సేవలను పూర్తిగా తీసుకుందాం..

**-మనమంతా మొక్కలు నాటి.**
**పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం..**



ఖమ్మం మెట్రో ఈవెనింగ్ ఏప్రిల్ 9:వనజీవి రామయ్య చిత్ర ప్రదర్శన సక్సెస్ మీట్ లో చిత్ర బృందం, వక్తలు సిద్ధార్థ విక్రం సింగ్ ఐఎఫ్ఎస్, భీమా నాయక్ ఐఎఫ్ఎస్,పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పరితపించి. మొక్కలు నాటే కార్యక్రమాన్ని పట్టు విడవకుండా తుది శ్వాస వరకు తన ప్రయాణాన్ని సాగించి. రెండు తెలుగు రాష్ట్రాల్లో 1 కోటి 50 లక్షల మొక్కలను నాటి.. స్వర్గస్తులైన పద్మశ్రీ వనజీవి రామయ్య జీవిత కథను ఇతివృత్తంగా తీసుకొని వనజీవి రామయ్య పేరుతో నిర్మితమైన లఘు చిత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించిన ఉత్తమ గద్దర్ లఘు.చిత్రంగా ఎంపిక కావడం అభినందనీయమని, వనజీవి రామయ్య సేవలను నేటి యువత, ప్రజలు, మేధావులు, విద్యా వేత్తలు, మొక్కలు నాటే ప్రక్రియను ఆదర్శంగా తీసుకొని గ్లోబల్ వార్మింగ్ నుంచి మనమంతా రక్షింపబడే విధంగా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి.ఎఫ్.ఓ భీమా నాయక్ ఐ.ఎఫ్.ఎస్, ఖమ్మం జిల్లా డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఐ.ఎఫ్.ఎస్ , ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి , దర్శకులు వేముగంటి, సంగీత దర్శకులు బల్లేపల్లి మోహన్, చిత్రకథ నాయకి హీరోయిన్ నాగరాణి లు అన్నారు.సందేశాత్మక చిత్రాన్ని నిర్మించి ఖమ్మం జిల్లాలో చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేయడం ప్రజలందరికీ ఆలోచనత్మక, ఆచరణాత్మక అంశాలను మేళవింపచేసేలా పర్యావరణ పరిరక్షణ కోసం మనమంతా మొక్కలు నాటి ఈ పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అని ఇచ్చే పిలుపు.మాటల్లో చెప్పలేనిదని వారన్నారు.. ప్రస్తుతం అనేక కమర్షియల్ ఎలిమెంట్స్ తో సినిమాలు వస్తున్నప్పటికీ సందేశాత్మక చిత్రాలు ఆలోచింప చేస్తాయని, వాటిని ఆచరణలో పెట్టినప్పుడే మన సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. విద్య నభ్యసించే విద్యార్థి వద్ద నుంచి మొదలుకొని పండు ముసలి వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని మహోన్నతంగా శ్రీకారం చుట్టినప్పుడే రాబోవు రోజులలో కాలుష్య రహిత సమాజంగా, ఆక్సిజన్ రహిత సమాజంగా మన సమాజం నిలుస్తుందని, అందుకు మనమంతా మొక్కలు నాటే సైనికులుగా సిద్ధమవుదామని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఖమ్మంలో గద్దర్ అవార్డు విజేత 'వనజీవి రామయ్య' చిత్ర బృందానికి శాలువాలతో ఘనంగా సత్కరించారు...నంది అవార్డు గ్రహీత వేముగంటి దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం పర్యావరణ పరిరక్షణపై సమాజానికి ఒక బలమైన సందేశాన్ని అందించింది. ఈ చిత్రంలో ప్రముఖ నటులు బ్రహ్మాజీ, కథానాయిక నాగరాణితో పాటు నాగ మహేష్, జి. సురేష్ బాబు, స్వాతి, త్రివేణి, కొల్లాటి చంద్రశేఖర్, చిర్ర నాగరాజు ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి ఎల్. చంద్రశేఖర్ నిర్మించారు. ఈ చిత్రానికి బల్లేపల్లి మోహన్ సంగీతం, గానం అందించగా, తోట వి. రమణ (ఋత్రా) ఛాయాగ్రహణ బాధ్యతలు నిర్వహించారు. అలాగే గార్ల రాంబాబు రచన సహకారం అందించగా, ఘనయాది గేయ రచన చేశారు.

## ఎర్రుపాలెం మండల కేంద్రంలోనీ ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఎర్రుపాలెంమెట్రో ఈవినింగ్ ఏప్రిల్ 9విద్యార్థుల ఎదుగుదలే రాష్ట్ర ఎదుగుదల, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు విద్య కోసం బడ్జెట్లో 13.5 శాతం నిధుల కేటాయింపు ఎర్రుపాలెంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విద్యార్థులకు రాష్ట్ర భవిష్యత్తు, వారి ఎదుగుదలే రాష్ట్ర సంపూర్ణ ఎదుగుదల గా భావించి బడ్జెట్లో విద్యాశాఖకు 13.5 శాతం నిధులు కేటాయించి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఎర్రుపాలెం మండల కేంద్రంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఇంటర్ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్థిక భారం అయినప్పటికీ విద్యార్థుల డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని తెలిపారు. మన సహజ వనరులు, మన మానవ వనరులను వజ్రాల తీర్చిదిద్దేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడ బోదని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని రాష్ట్రస్థాయిని ఉన్నత స్థితికి తీసుకురావాలని కోరారు. మాలాగా మా బిడ్డలు కష్టపడవద్దని తల్లిదండ్రులు పెద్ద ఆశలతో చదివిస్తున్నారు, ఉపాధ్యాయుల ఆలోచనలు, వారి మార్గాన్ని వింటూ రాష్ట్ర విద్యార్థులు గొప్పగా ఎదగాలని ప్రభుత్వం కోరుకుంటుందని తెలిపారు. విద్యార్థుల సమయం విలువైనది ఆ సమయం ఆదా చేయడంతో పాటు, వారికి శ్రమ ఉండకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సైకిళ్లు అందుకునే విద్యార్థులు క్షేమంగా పాఠశాల నుంచి ఇంటికి, ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లాలని కోరారు. సైకిల్ వినియోగించుకునే క్రమంలో ఏమాత్రం అశ్రద్ధగా, అజాగ్రత్తగా ఉండవద్దని క్షేమంగా ఉండాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.

# భూపోరాటాలకు నాందిపలికి మహానేత సిఆర్.

**సిఆర్ ఆశయాల సాధనకు పార్టీ శ్రేణులు పునరంకితం కావాలి.**
**సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సిఆర్ 33 వర్ధంతి.**



కొత్తగూడెం ఆర్ సి (మెట్రో న్యూస్): దేశవ్యాప్తంగా భూపోరాలకు శ్రీకారం చుట్టి నిరుపేద కుటుంబాలకు జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు ధన్యజీవి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు అన్నారు. సిపిఐ అగ్రనాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర్‌రావు 33వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సీఆర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహనీయుడు చంద్ర రాజేశ్వర్‌రావు అని కొనియాడారు. పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాందిపలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను, ఉద్యమాల అణచివేతకు పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఆరు దశాబ్దాల క్రితమే జనసేవాదళ్‌ను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత సీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతికోసం అహర్నిషలు శ్రమించి అమరులైన నాటి నాయకులు చూపిన మార్గంలో పయనించి ప్రజా ఉద్యమాలకు నిర్మించడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు అన్నారపు వెంకటేశ్వర్లు నిమ్మల రాంబాబు, నాయకులు కరీం, అల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రామారావు, సంజీవరావు, సయ్యద్ ఇర్ఫాన్, లక్ష్మీ, మణి, పద్మ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

నవీపేట్, ఏప్రిల్ 9( మెట్రోన్యూస్ )నవీపేట మండలంలోని అన్ని గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని గురువారం బిజెపి నవిపేట మండల అధ్యక్షులు ధ్యాగ సరీన్ ఆధ్వర్యంలో నవిపేట మండల బిజెపి శాఖ తరపున నవీపేట ఎమ్మార్వో కి మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మహంతం సర్పంచ్ సుంకరి రాజు,ఓబీసీ అధ్యక్షుడు రాము,సీనియర్ నాయకులు ఆనందు, గోపాల్ ,సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టెకులపల్లిలో వృత్తి విద్యా ఇంటర్న్‌షిప్ సందర్శన

**విద్యార్థుల నైపుణ్యాలను అభినందించిన ప్రిన్సిపల్ సునీత మేడం**

ఖమ్మం మెట్రో ఈవినింగ్ ఏప్రిల్ 9:స్థానిక టెకులపల్లిలోని జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎలక్ట్రానిక్స్ & హార్డ్‌వేర్ విద్యార్థులకు నిర్వహిస్తున్న వృత్తి విద్యా ఇంటర్న్‌షిప్ శిక్షణ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ సునీత మేడం గారు సందర్శించారు.ృత్తి విద్యా శిక్షకురాలు ) దివ్య గారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ అత్యంత ఆసక్తికరంగా సాగుతోంది. ఇందులో భాగంగా విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, ఎలక్ట్రానిక్ పరికరాల పనితీరు, సర్క్యూట్ బోర్డుల తయారీ, సోల్డరింగ్ మరియు హార్డ్‌వేర్ కాంపోనెంట్స్ రిపేరింగ్ వంటి అంశాలపై ప్రత్యక్షంగా శిక్షణ పొందుతున్నారు.

శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ప్రిన్సిపల్ సునీత మేడం, విద్యార్థులు ప్రయోగాత్మకంగా చేస్తున్న పనులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన చిన్న చిన్న ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌లను చూసి ఆమె ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఏయే అంశాలు నేర్చుకుంటున్నారో శిక్షకురాలు దివ్య గారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మేడం మాట్లాడుతూ.. "నేటి సాంకేతిక యుగంలో చదువుతో పాటు చేతివృత్తి నైపుణ్యాలు కలిగి ఉండటం చాలా ముఖ్యం. మన కళాశాల విద్యార్థులు



ఎలక్ట్రానిక్స్ రంగంలో ఇలాంటి శిక్షణ పొందడం వల్ల భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలను పొందవచ్చు. శిక్షకురాలు దివ్య గారు విద్యార్థులకు ఎంతో సహనంతో, ప్రయోగాత్మకంగా విషయాలను అర్థమయ్యేలా నేర్పించడం అభినందనీయం" అని కొనియాడారు.శిక్షకురాలు దివ్య గారు మాట్లాడుతూ.. ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, వారు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి ఇది ఒక మంచి వేదిక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు ఎలక్ట్రానిక్స్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తమకు ఇటువంటి గొప్ప అవకాశం కల్పించిన ప్రభుత్వానికి మరియు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ రహదారి విస్తరణ ముసుగులో ఆక్రమణలకు పాల్పడితే ఊరుకునేది లేదు..!

**-పటాన్చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత భవనం కూల్చివేతపై ఎంపీ ఫైర్**

**-జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయండి**

**-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ చట్టాలు పటాన్చెరు నియోజకవర్గంలో అమలు కావా..?**

**-మెదక్ ఎంపీ రఘునందన్ రావు**



మెట్రో న్యూస్ పటాన్చెరు:జాతీయ రహదారి విస్తరణ ముసుగులో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని, ఇందుకు కారకులైన ప్రతి ఒక్కరిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాల్సిందేనని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి సమీపంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత భవనం స్థలాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరువు పట్టణంలోని శ్రీనగర్ కాలనీ సమీపంలో జాతీయ రహదారికి దగ్గరలో 1962 సంవత్సరంలో అప్పటి జిల్లా పరిషత్ ఉన్నత అధికారులు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మించారని తెలిపారు. లక్షలాదిమందికి విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల తదనంతర కాలంలో వసతులు లేవని నూతన భవనంలోకి మార్చడం జరిగిందని తెలిపారు. నాటి నుండి రెండు రోజుల క్రితం వరకు పాఠశాల భవనం అలాగే ఉందని తెలిపారు. వందల కోట్ల రూపాయల విలువైన భూమిపై కన్నేసిన కొందరు కబ్జాదారులు దశాబ్దాలుగా తమ తాతల ఆస్తులంటూ రాష్ట్ర హైకోర్టు, సుప్రీంకోర్టులో కేసులు వేయడం జరిగిందని తెలిపారు. ఈ అంశంపై న్యాయస్థానాలు సైతం కబ్జాదారులకు వ్యతిరేకంగా తీర్పులు వెలువరించడంతో పాటు.. స్టే సైతం కొనసాగుతూ ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి విస్తరణ ముసుగులో మంగళవారం రాత్రి సమయంలో కొందరు గుర్తు తెలియని కబ్జాదారులు పాఠశాల భవనాన్ని పూర్తిగా తొలగించడం జరిగిందని తెలిపారు. దీనిపై స్థానిక బిజెపి నాయకులు తనకు సమాచారం అందించడంతో వెంటనే జిల్లా కలెక్టర్ తో పాటు పోలీసు శాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందిన తర్వాతనే కబ్జాదారులు అక్కడి నుండి వెళ్లిపోయారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ, అసైన్ భూములకు రక్షణ కొరబడిందని, కేంద్ర రాష్ట్ర చట్టాలు సైతం ఇక్కడ అమలు కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వందల కోట్ల విలువైన భూమిని కొల్లగొట్టాలనే కుట్రతో ఈ ఘాతుకానికి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ అంశంలో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పర్యటన చేయడంతో పాటు కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల నిరసనను. పౌర ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## అంగన్వాడి టీచర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**-బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి**

**-సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:నారాయణఖేడ్ ప్రాంతంలోని కాంగ్టి మండలం రాసోల్ అంగన్వాడి టీచర్ వసంత కుమారీని అదే గ్రామంలోని కొంత మంది దుండగులు చెట్టుకు కట్టేసి కొట్టడంతో పాటు అనేక రకాలుగా హింసించిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి జయరాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సభ్య సమాజం తలదించు కునేలా ఈ ఘటన జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. ఆమెకు సంబంధం లేని అంశాన్ని అంటగట్టి విధుల్లో ఉన్న అంగన్వాడి టీచర్ ను లాకెల్లడం, ఒక మహిళగా ఆమెను హింసించి అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనకు కారణమైన వారిని ప్రభుత్వం తక్షణమే శిక్షించాలన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని సీపీఎం సంగారెడ్డి జిల్లా కమిటీ కోరుతుందన్నారు.

## సింగూరు నీటి విడుదల చేయాలి

మెట్రో న్యూస్ కొల్చారం: సింగూర్ నుండి చిన్న ఘనపూర్ ఆయకట్టకు 0.30 టిఎంసిల నీటిని విడుదల చేయాలని గురువారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి ప్రత్యేక సలహాదారులు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని హైదరాబాదులో వారి స్వగృహంలో కలవడం జరిగింది.

ఈ సందర్భంగా ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి చిన్న ఘనపూర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేసి రైతులు ఆదుకోవాలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగలాగారి మల్లేష్ గౌడ్, చిన్నఘనపూర్ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, చిన్న గణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు గజబోయిన అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయి కోటి రమేష్, మోర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తరలించాలన్న..

**ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తీరుపై**


**జిన్నారం ప్రాంత ప్రజలు ఏం పాపం చేశారని**

**కాంగ్రెస్ నాయకులు మండిపాటు..**



మెట్రో న్యూస్/జిన్నారం : జిన్నారం మండల పరిధిలో నల్తూరు గ్రామంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను పటాన్చెరుకు తరలించాలని కలెక్టర్ తో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడిన తీరుపై మండల కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. గురువారం మండల పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాల్లో అన్ని వర్గాల పేద విద్యార్థులు చదువుకోవడానికి నియోజకవర్గ ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసిందన్నారు. మంజూరైన పాఠశాలను జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవతో జిన్నారం మున్సిపాలిటీ పరిధి నల్తూరు గ్రామంలో 159 సర్వేనెంబర్ లో 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూర అయిందన్నారు. రెవిన్యూ అధికారులు పూర్తి సర్వే నిర్వహించి నివేదికను కలెక్టర్ కు అందజేశారని తెలిపారు.కానీ పటాన్చెరువు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి బుధవారం కలెక్టర్ ప్రావీణ్యను కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నల్తూరు గ్రామం అయితే దూరమవుతుందని నల్తూరు గ్రామం అంటే తనకు తెలియదన్నట్లు పటాన్చెరు మండలం పోచారంలో ఏర్పాటు చేయాలనికోరడం ఎమ్మెల్యేకు తగదన్నారు.నల్తూరు గ్రామం పటాన్చెరు నియోజకవర్గంలో లేదా అని ప్రశ్నించారు. జిన్నారం మండల ప్రజలు ఏం పాపం చేశారని కక్షపూరితంగా అడ్డుకుంటున్నారన్నారు.ఇతర పార్టీ నాయకులుకలసి వచ్చినా,రాకున్నా జిల్లా, ఇన్చార్జి మంత్రులను కలిసి అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళైనా నల్తూరు గ్రామంలోనే పాఠశాలను ఏర్పాటు చేసే విధంగా నూటికి నూరుపాలు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాజు గౌడ్, కౌన్సిలర్ పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## నిరుపేద ఆడపిల్ల వివాహానికి సిజిఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



మెట్రో న్యూస్/జిన్నారం : నిరుపేద ఆడపిల్ల వివాహానికి సిజిఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం జిన్నారం మున్సిపల్ ఐదోవార్డు కు చెందిన వద్ద స్వప్న శ్రీనివాస్ చారి ప్రథమ పుత్రిక శ్రావణి వివాహానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్మల గోవర్ధన్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. నాగరాజ్ యాదవ్, సత్తయ్య, ఆంజనేయులు, ఎల్లన్నగారి యాదగిరి, సీతరాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన డబ్బాల జోలికి వెళ్లవద్దు

**-టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు విస్తీర్ణ పనుల సందర్భంగా రోడ్డు పక్కన నిర్వహించే డబ్బాల జోలికి వెళ్ళవద్దని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్డు పక్కల గల డబ్బాలు, పండ్ల బండ్లు, తోపుడు బండ్లు, పాన్ డబ్బాలు, పానీపూరు బండ్లు, ఫాస్ట్ ఫుడ్ డబ్బాలు, పువ్వుల బండ్లపై బ్రతికే పేదల జోలికి వెళ్ళవద్దని మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులకు కోరారు.

## ట్రాన్స్‌జెండర్ల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక దృష్టి

**-అడిషనల్ కలెక్టర్ పాండు**



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో ఏప్రిల్ 9:ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్‌జెండర్ల కోసం నిర్వహించిన ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని అడిషనల్ కలెక్టర్ పాండు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలోని ప్రతి వర్గానికి సమానంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ సమాజం ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ.. అవసరమైన పరీక్షలు, చికిత్సలు అందించేందుకు ఇలాంటి ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం ఎంతో అవసరమన్నారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డాక్టర్ శశాంక్, వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిబా పూలే జయంతోత్సవం

**-అందరూ ఆహ్వానితులే-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో ఏప్రిల్ 9:మహాత్మ జ్యోతిబా పూలే 200 వ జయంతి సందర్భంగా ఈనెల 11న శనివారం ఉదయం 9.00 గంటలకు ఆర్ అండ్ బి కార్యాలయం ప్రక్కన గల జ్యోతిబా పూలే విగ్రహానికి పుష్పమాలం కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని నటరాజ్ థియేటర్ పక్కన, కల్వకుంట రోడ్ లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, బడుగు బలహీన వర్గాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-టీజీఐఐసి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి**

**-కుట్టు మిషన్ ల పంపిణీ, బ్యూటీషియన్ కోర్సుల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగు పడుతుంది-కలెక్టర్ ప్రావీణ్య**




మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గురువారం బేటి బచావో ఉ బేటి పడావో పథకం కింద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు కుట్టు యంత్రాలను పంపిణీ చేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు బ్యూటీషియన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది. ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలు, ఒంటరి మహిళలు, వితంతువులు, చదువు మధ్యలో మానేసిన వారు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా బాలసదనంలో టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మొక్కల నాటకం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐసీసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ... మహిళల అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... బేటి బచావో ఉ బేటి పడావో పథకం ద్వారా కుట్టు యంత్రాల పంపిణీ, బ్యూటీషియన్ శిక్షణల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, సీడీపీఓ చంద్రకళ, డిసిపిఓ రత్నం, చిల్డ్రన్ సూపరింటెండెంట్ విజయ, కౌన్సిలర్లు రమేష్, అశ్విన్, నవాజ్, నాయకులు కాజా పాషా, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లగూడెం ఉత్సవాలకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు ఆహ్వానం



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:సంగారెడ్డి పట్టణంలోని గొల్లగూడెంలో ఈనెల 10వ తేదీ నుంచి ఘనంగా ప్రారంభం కానున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, ఎల్లమ్మ బోనాల ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే ప్రభాకర్‌కు గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గొల్లగూడెం కుర్మ సంఘం ప్రతినిధులు, గ్రామ పెద్దలు కలిసి మర్యాదపూర్వకంగా ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఉత్సవాల విశేషాలను ఎమ్మెల్యేకు వివరించగా.. స్పందించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఉత్సవాలకు తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామ దేవతల ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం నాయకులు లాడే బాలు 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, లాడే మల్లేశం (కౌన్సిలర్), పెదగొల్ల మల్లేశం, శంకర్, లాడే శేఖర్, లాడే రమేష్, లాడే శ్రీశైలం, లాడే కుమార్, కర్కం మల్లేశం, లాడే వెంకట్, ఇరిగిపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## జయరాం, నిర్మల రాజకుమారి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోస్ నాయకులు



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:టీఎన్జీవోస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నిర్మల రాజకుమారి సంగారెడ్డి తహసీల్దార్ జయరాం గార్ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం సంగారెడ్డి తహసిల్దార్ కార్యాలయంలో టీఎన్జీవోస్ సంఘం పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మీరు ఇలాంటి పెళ్లిరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎండీ. జావీద్ అలీ, కార్యదర్శి వి. రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి.వెంకటరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మె



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ అన్ మాల్డ్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం సమ్మెకు దిగారు. విద్యుత్ ఎస్సీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

## ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్ అభివృద్ధికి కృషి : కాజా నవీన్



**మెట్రో న్యూస్, కూకట్‌పల్లి :** ఏఐసీసీ కార్యదర్శి, కేజీఎఫ్ వ్యవస్థాపకుడు జెట్టి కుసుమకుమార్ ను కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నా యకులు ఖాజా నవీన్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రజల సమస్యలు, అభివృద్ధి తదితర అంశాలపై ఆయనతో స్నేహపూర్వకంగా చర్చలు జరిపారు. నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ మార్గనిర్దేశంలో పార్టీ సీని యర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి నేతృ త్వంలో ఉమ్మడి కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ సమగ్రా భివృద్ధికి తీసుకుంటున్న పలు అంశాలను కాజా నవీన్ కుసు మ కుమార్‌కు వివరించారు.కాంగ్రెస్‌పార్టీని మరింత బ లోపేతం చేసి డివిజన్ ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామని కాజా నవీన్ చెప్పారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కాప్రా ప్రెస్ క్లబ్ భరోసా

### - ఎమ్మెల్యే బండారి లక్ష్మిరెడ్డి
### ప్రజాస్వామ్య మూలస్తంభాలకు అండగా నిలవడం అభినందనీయం

**కాప్రా, ఏప్రిల్ 09 (మెట్రో ఈవినింగ్):**సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టుల సంక్షేమంపై కాప్రా ప్రెస్ క్లబ్ చూపుతున్న చొరవ స్ఫూర్తిదాయకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మిరెడ్డి కొనియాడారు. గురువారం కాప్రా ప్రెస్ క్లబ్లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిష్పక్షపాత వార్తలను ప్రజలకు చేరవేసే క్రమంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి, వారి ఆర్థిక, ఆరోగ్య భద్రత కోసం ప్రెస్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.ప్రజాస్వామ్య బలోపేతానికి మీడియా కీలకంమీడియా



సమాజానికి నాలుగో స్తంభం వంటిదని, జర్నలిస్టుల అభివృద్ధి ద్వారానే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమ పథకాలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మరియు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ కార్పొరేట ర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, కేశెట్టి ప్రసాద్, విటల్ నాయక్, కాసం మహిపాల్ రెడ్డి, టిల్లు యాదవ్, బిజెపి నాయకులు తుమ్మల సంధ్య రెడ్డి, వెంకటాచలం, సంపత్ రావు, కె. ఉమా శ్రీధర్ తదితరులు.ప్రెస్ క్లబ్ ప్రతినిధులు: కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్రమూర్తి. కాప్రా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, నాయకులు సోమేష్ నాయుడు, రాజు యాదవ్, మురళీ దేవ్ గౌడ్, లక్ష్మిరెడ్డి, డి. శ్రీనివాస్, కె. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి ప్రాధాన్యత

### - మంత్రి దామోదర రాజనరసింహ

**మెట్రో న్యూస్ ప్రతినిధి, శేరిలింగంపల్లి:** మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి కొండాపూర్ లోని జిల్లాప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కీలక ప్రకటనలు చేశారు.సుమారు 25 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన క్రిటికల్ కేర్ యూనిట్‌కు అరికపుడి గాంధీ తో కలసి ఆయన శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రస్తుతమున్న 100 బెడ్లకు అదనంగా మరో 100 చేర్చి, దీనిని 200 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. అవసరమైతే భవిష్యత్తులో మరో 50 నుండి 100 బెడ్లు పెంచే ఆలోచన ఉందని చెప్పారు. ఆసుపత్రిలో దాదాపు 16 విభాగాలను బలోపేతం చేయనున్నామని, అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలోని కూకట్‌పల్లి, నార్సింగి, పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ ఆసుపత్రి ఎంతో కీలకం కానుందని, రాబోయే ఏడాది కాలంలో 80-85% వైద్య సేవలు ఇక్కడే అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు



కార్యకర్తలు ఆయా శాఖల అధికారులతో పాటు ప్రతి శాఖలో ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి అవగాహన ర్యాలీ

### - డాక్టర్ స్రవంతి
### పి.హెచ్.సి చించోడు

**మెట్రో న్యూస్ షాద్ నగర్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమము హెల్త్ వీక్ లో భాగంగా,హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ వ్యాధి యొక్క అవగాహన ర్యాలీ డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీని హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు ఎయిడ్స్ వ్యాధి యొక్క స్లొగన్స్ చెబుతూ ర్యాలీని ముందుకు తీసుకెళ్లారు.ర్యాలీ అనంతరము డాక్టర్ స్రవంతి గారు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటే అక్వైర్డ్ ఇమ్యునో డిఫిసియన్సీ సింద్రోమ్ అని, ఇది హెచ్.ఐ.వి () వైరస్ వలన వస్తుంది అని, ఇది ఒక వైరస్ వ్యాధి అని, ఈ వ్యాధి సోకిన వారిలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందని డాక్టర్ స్రవంతి గారు చెప్పారు. ఈ వ్యాధి యొక్క లక్షణాలు. కారణం లేకుండా బరువు తగ్గడం, తరచుగా జ్వరం రావడం, చెమటలు రావ



డం, సోషరశ గ్రంధులు వాచి ఉండటం, తరచూగా విరేచనాలు రావడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, శరీరం పై తెల్లని పూత వంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, జే శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్, హెల్తు సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, స్టాఫ్ నర్స్ సువర్ణ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, డీఈవో విజయ, ఏఎన్ఎంలు,ఆశాలు, కాంటిజెంట్ వర్కర్ శ్రీనివాస్ , మన్నెమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వికలాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
## కాప్రాలో ప్రత్యేక గ్రీవెన్స్ డే.. 96 దరఖాస్తుల స్వీకరణ

**కాప్రా, ఏప్రిల్ 09 (మెట్రో న్యూస్):**రాష్ట్రంలోని వికలాంగుల ఆర్థిక, సామాజిక సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముతినేని వీరయ్య అన్నారు. గురువారం కప్రా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వికలాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 100 కేంద్రాల్లో ఇలాంటి గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కప్రాలో జరిగిన ఈ శిబిరానికి 96 మంది వికలాంగులు హాజరై డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, పెన్షన్లు, వైద్య సహాయంపై విన్నవించగా, వాటిని తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం వికలాంగుల కోసం అమలు చేస్తున్న 5% ఇళ్ల స్థలాల రిజర్వేషన్, ఉన్నత విద్యలో 5%, కోర్టు ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇద్దరు వికలాంగులు వివాహం చేసుకుంటే కళ్యాణ లక్ష్మితో పాటు అదనంగా రూ. 2 లక్షల ప్రోత్సాహకం అందిస్తున్నట్లు గుర్తుచేశారు. క్రీడాకారుల కోసం 'పారా స్పోర్ట్స్ పాలసీ'ని అమలు చేస్తున్నామని, 40% పైగా వైకల్యం



ఉన్నవారికి ఉపకరణాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకట్, టీవీహెచ్ఎస్ అధ్యక్షుడు జి. కిరణ్, జిల్లా సంక్షేమ అధికారి, డిప్యూటీ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కృషి : పట్నం



**మెట్రో న్యూస్, కేపీహెచ్‌బీ కాలనీ :** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ తదితర కళాశాలలతోపాటు పాఠశాలల్లోనూ మౌలిక సదుపాయాల కల్పన కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం కూకట్ పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 8 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే మేడ్చల్ జిల్లాలోని అంగన్వాడి సెంటర్ల టీచర్లకు సెల్ఫోన్లను ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు, కలెక్టర్ మనుచౌదరి కలిసి పంపిణీ చేశారు. ఇందులో రూ.4.95 కోట్ల పీఎం ఉషా గ్రాంట్స్ నిధులతో కళాశాల జీ+1 భవనం ప్రారంభించగా,రూ. 2.84 కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో జీ +2 లో అదనపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జీవీ కింద నవ గురుకుల సంస్థ ద్వారా 86 మంది నిరుపేద విద్యార్థులకు ఉచిత లాప్ టాప్ పంపిణీతోపాటు ఏడాదిపాటు శిక్షణ శిబిరం ప్రారంభిం చారు.ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ చందన తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు సహకరించిన అధికారులుతో పాటు బిల్డర్లపైన పైన కేసులు ఎక్కడున్నాయి

### - మియాపూర్ సర్కిల్ -48లో అక్రమ నిర్మాణాల జోరు... తూ..తూ మంత్రంగా వ్యవహరిస్తున్న అధికారులు, సిబ్బంది

**మెట్రో న్యూస్ ప్రతినిధి, శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ని మియాపూర్ సర్కిల్– 48 లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.... ఇదేమిటని బల్దియా సంబంధిత పట్టణ ప్రణాళిక అధికారులకు, కింది స్థాయి చైన్ మెన్ లకు అడిగితే... మాకు.. తెలీదు.. తెలీదు.. అంటూ.. తూ...తూ... మంత్రంగా వ్యవహరిస్తున్నారే.. తప్ప వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు... పర్మిషన్ మూడంతస్తులు కట్టేది 5 అంతస్తులు.. దానికి తోడుగా ఒక పెంట్ హౌస్... అక్రమంగా కట్టే బిల్డర్లకు యజమానులకు ఇష్ట రాజ్యం అయిపోయింది మదినగూడ ప్రాంతంలో... జిహెచ్ఎంసిలో ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకునే నాధుడే కరువైపోయాడని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇలా అక్రమ నిర్మాణాలకు పాల్పడే వారిపై మొన్నటికి మొన్న.. మెట్రో ఈవినింగ్స్ దినపత్రికలో వచ్చిన కథనంలో రాసిన విధంగా జిహెచ్ఎంసి యాక్ట్ 155 ప్రకారం ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న బిల్డర్లు కానీ, ప్రజాప్రతినిధులు కానీ, అధికారులు



కానీ, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు తీవ్ర ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు... సెక్షన్లను బయటికి తీసుకురావాలని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ సెక్షన్ల ను తీసుకువచ్చి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, ఆ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న, సహకరిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ప్రజలు తీవ్ర ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ హైకోర్టులో మీడియా అక్రిడిటేషన్ పాలసీపై విచారణ

**మెట్రో న్యూస్ క్రైమ్ ప్రతినిధి, హైదరాబాద్:** రాష్ట్రంలో అమలులో ఉన్న వివాదాస్పద మీడియా అక్రిడిటేషన్ పాలసీపై దాఖలైన పిటిషన్లపై తెలం గాణ హైకోర్టు విచారణ కీలక దశకు చేరుకుంది. ఈ విచారణ పరిపాలనా నియంత్రణ మరియు పత్రికా స్వాతంత్ర్యం మధ్య కొనసాగుతున్న సం ఘర్షణను మరింత తీవ్రంగా ప్రతిబింబిస్తోంది. ఇది కేవలం ప్రభుత్వ నియమావళిపై వివాదం మాత్రమే కాకుండా, భారత రాజ్యాంగం కింద ఉన్న పత్రికా స్వేచ్ఛ రక్షణకు సంబంధించిన ముఖ్యమైన పోరా టంగా మారింది.ఈ కేసు 'తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్' మరియు ఇతర సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లతో ప్రారంభమైంది. ప్రభు త్వం జారీ చేసిన 'జి.ఓ. . నం. 252' మరియు సవ రించిన 'జి.ఓ. . నం. 103'లను రాజ్యాంగ విరుద్ధం మరియు వివక్షపూరితమని పేర్కొంటూ రద్దు చేయాలని కోరుతున్నారు.పిటిషనర్ల ప్రకారం, కొత్త పాలసీలో డిజిటల్ మీడియా మరియు ఉర్దూ జర్నలిస్టులకు నిర్దేశించిన అర్హత ప్రమాణాలు అ త్యంత కఠినంగా ఉండి చిన్న మీడియా సంస్థలు మరియు ప్రాంతీయ భాష జర్నలిస్టులను పక్కన పెట్టే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ విధానం వల్ల ఉర్దూ మీడియా మరియు కొత్త డిజిటల్ ప్లాట్‌ఫా ర్మ్‌లు ప్రభుత్వ గుర్తింపును కోల్పోయే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు.చీఫ్ జస్టిస్ అపరేష్ కు మార్ సింగ్ మరియు జస్టిస్ జి.ఎం. మోహి యుద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ కేసును విచా రించింది. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ , ఇన్ఫర్మేషన్ & పబ్లిక్ రిలేషన్స్ కమిషనర్ మరి యు మీడియా అకాడమీ చైర్మన్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వానికి సమాధానం సమర్పించేందుకు ఇచ్చిన మూడు వారాల గడువు ముగి సినా ఇంకా కౌంటర్ అఫిడవిట్ దాఖలు కాలే దని కోర్టు గమనించింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన మీడియా పాలసీని రా జ్యాంగ పరిధిలో ఎలాసమర్థించుకుంటుందోఅన్నది ప్రధాన అంశంగా మారింది. 30 ఏప్రిల్ 20 26 వరకు గడువు పొడిగింపు తాత్కాలిక ఉపశ మనమే కాగా, 29 ఏప్రిల్ 2026న జరిగే తదుపరివిచారణపై మీడియావర్గాలుఆసక్తిగాఎదురు చూస్తున్నాయి.


# గులాబీ జెండా ఎగురవేసిన ప్రశాంత్ రెడ్డిని అభినందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్



**మెట్రో న్యూస్,ఇబ్రహీంపట్నం :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్నీ తానై ఘనవిజయానికి కారకుడై, మున్సిపల్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేసిన రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)ని,తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇబ్రహీంపట్నం విజయోత్సాహాన్ని మరింత పెంచుతూ, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపేందుకు ఈ నెల 11న కేటీఆర్ పర్యటన జరగనుందని ప్రశాంత్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇబ్రహీంపట్నం గడ్డపై ఏ ఎన్నిక వచ్చిన బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువనేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు.

ఆంధ్ర వార్తలు మెట్రో
శుక్రవారం, 10 ఏప్రిల్ 2026


# అనంతపురానికి కేంద్రం గుడ్ న్యూస్!








ఈసమస్యను పరిష్కరించేందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి చేస్తున్న సేవలను తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన కేంద్రం, తాజాగా లైసెన్స్‌ను రెన్యువల్ చేసింది. ఆంధ్రప్రదేశ్ వార్తలు

ప్రధాని మోదీ, అమిత్ షాకు ధన్యవాదాలు లక్షలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సమస్యను పరిష్కరించినందుకు ప్రధాని మోదీ, అమిత్ షాకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేస్తూ, ట్రస్ట్ నిర్వాహకులు మాంచో ఫెర్రర్‌కు అభినందనలు తెలిపారు.

# ఒక్కరూపాయి అవినీతి లేకుండా పాస్ బుక్స్ అందిస్తాం



భూమి రికార్డుల విషయంలో గతంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతామని సీఎం స్పష్టం చేశారు. "రాష్ట్రంలో ఒక్క రూపాయి కూడా అవినీతి జరగకుండా పారదర్శకమైన పద్ధతిలో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. భూమి యజమానులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండానే హక్కు పత్రాలను అందజేస్తామని వివరించారు.

# గత ప్రభుత్వ తీరుపై హోం మంత్రి అనిత ఘాటు వ్యాఖ్యలు

వైసీపీ ప్రభుత్వ హయాంలో కనీసం ఫైర్ ఇంజన్లు కూడా కొనుగోలు చేయలేదని, ఇది ప్రజా భద్రత పట్ల వారికున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని అనిత విమర్శించారు. వ్యవస్థలను నిర్వీర్యం చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

మహిళల రక్షణకు పెద్దపీట ఏలూరులో కొత్త మహిళా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, వారు ధైర్యంగా ఉండేలా భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రభుత్వం



నిరంతరం కృషి చేస్తుందని మంత్రి అనిత ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# సింహం ముసుగులో కిరాణా షాపులో దొంగతనం



దుకాణంలోకి చొరబడ్డ ఆ వ్యక్తి కౌంటర్‌లో ఉన్న నగదును మరియు కొన్ని ఖరీదైన వస్తువులను అపహరించాడు. సీసీటీవీ కెమెరాల్లో ఈ దృశ్యాలు రికార్డ్ అయినప్పటికీ, ముఖానికి సింహం మాస్క్ ఉండటంతో అతడిని గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది. దొంగ చాలా చాకచక్యంగా లోపలికి వచ్చి, గల్లా పెట్టెలోని డబ్బును తీసుకుని క్షణాల్లో అక్కడి నుండి పరారయ్యాడు.

కేసు నమోదు చేసిన పామిడి పోలీసులు ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ వింత దొంగతనం గురించి తెలిసిన పామిడి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు త్వరలోనే ఆ సింహం మాస్క్ దొంగను పట్టుకుంటామని స్థానిక ప్రజలకు ధైర్యం చెప్పారు.

# ప్రయాణికులకు అలర్ట్!

## 15 రైళ్లు రద్దు..



మహబూబ్‌నగర్ నుండి మణ్యంకొండ మధ్య డబ్లింగ్ పనులు మరియు సిగ్నలింగ్ వ్యవస్థ మెరుగుదల కోసం పలు లోకల్ రైళ్లను నిలిపివేశారు. కాచిగూడ – మహబూబ్‌నగర్, రాయచూర్, కర్నూల్ సిటీ వంటి ప్రాంతాలకు వెళ్లే మెము (MEMU), డెము (DEMU) రైళ్లు ఏప్రిల్ 10 నుండి 19 వరకు అందుబాటులో ఉండవు. అలాగే విజయవాడ – విశాఖపట్నం, కాకినాడ – విశాఖపట్నం మరియు గుంటూరు – తెనాలి మధ్య నడిచే రైళ్లు కూడా పాక్షికంగా లేదా పూర్తిగా రద్దు అయ్యాయి. వేసవి సెలవుల దృష్ట్యా రద్దీ ఉన్నప్పటికీ, భద్రతా కారణాల దృష్ట్యా ఈ పనులు అత్యవసరమని అధికారులు తెలిపారు.

రైళ్ల రద్దు వల్ల రోజువారీ ఉద్యోగులు మరియు విద్యార్థులు ఇబ్బంది పడకుండా ముందస్తు ప్లాన్ చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు. రైళ్ల స్థితిగతులను తెలుసుకోవడానికి 'నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్' యాప్ లేదా అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. కొన్ని రైళ్ల వేళల్లో మార్పులు ఉండవచ్చని, ప్రయాణానికి ముందే స్టేషన్ మాస్టర్ కార్యాలయంలో వాకబు చేయడం ఉత్తమమని తెలిపారు. ప్రయాణికుల భద్రత కోసమే ఈ ట్రాక్ మరమ్మతులు చేపడుతున్నామని, దీనికి సహకరించాలని దక్షిణ మధ్య రైల్వే కోరుతోంది.

# మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌పై సీఎం చంద్రబాబు సీరియస్

గత ఆరు నెలలుగా తన తండ్రి ఏ వ్యవహారంలోనూ తలదూర్చడం లేదని మంత్రి వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా, సీఎం సంతృప్తి చెందలేదు. మంత్రి తండ్రి చేస్తున్న జోక్యంపై తన వద్ద పూర్తిస్థాయి నివేదికలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. ప్రభుత్వంపై ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్లకుండా ఉండాలంటే కుటుంబ సభ్యులను పాలనకు దూరంగా ఉంచాలని ఆదేశించారు.



కంచుకోట లాంటి జిల్లాలో పార్టీని బలోపేతం చేయాలి పార్టీకి కంచుకోట లాంటి జిల్లాలో వ్యక్తిగతంగా మరియు పార్టీ పరంగా మెరుగైన ఫలితాలు చూపాలని సీఎం సూచించారు. అందరినీ కలుపుకొని సమన్వయంతో ముందుకు వెళ్లాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. వివాదాలకు తావు లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని మంత్రికి ముఖ్యమంత్రి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు.



# ఏపీలో 5 కేజీల గ్యాస్ సిలిండర్ల పంపిణీ



ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్యులకు ఊరటనిచ్చేలా 5 కేజీల చిన్న గ్యాస్ సిలిండర్లను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎవరికైతే తక్కువ పరిమాణంలో గ్యాస్ అవసరమో వారు మార్గదర్శకాల ప్రకారం వీటిని పొందవచ్చునని మంత్రి తెలిపారు. వీటితో పాటు ఏ ఏ జిల్లాల్లో కిరోసిన్ అవసరం ఉందో గుర్తించి, వెంటనే పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. గ్యాస్ బుకింగ్ మరియు డెలివరీ ప్రక్రియలో జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసేలా కొత్త విధానాన్ని తీసుకురావాలని ఆదేశించారు.




రైతులకు అండగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ గ్యాస్ సరఫరాతో పాటు రబీ సీజన్ ధాన్యం సేకరణపై కూడా మంత్రి సమీక్ష జరిపారు. ఖరీఫ్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించినట్లే, ప్రస్తుత సీజన్‌లో కూడా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బంది పడకుండా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో గ్యాస్ ఇబ్బందులు రాకుండా ఉండటానికే ఈ 5 కేజీల సిలిండర్ల (FTL) విధానాన్ని ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి వివరించారు.

# జగన్ మళ్లీ నువ్వే రావాలి అంటూ జగన్ ఇంటి వద్ద ఫ్లెక్సీలు

గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రస్తావించిన 'మావిగన్' (MAVIGAN) అనే పదం ప్రస్తుతం ఈ ఫ్లెక్సీల ద్వారా మళ్లీ తెరపైకి వచ్చింది. మచిలీపట్నం (MA), విజయవాడ (VI), గుంటూరు (GAN) ప్రాంతాలను కలిపి ఒకే మెగా సిటీగా అభివృద్ధి చేయాలనేది ఈ కాన్సెప్ట్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ మూడు నగరాల మధ్య ఉన్న అనుసంధానతను వాడుకుంటూ, ఈ ప్రాంతాన్ని రాష్ట్రానికే ఒక భారీ 'గ్రోత్ ఇంజిన్'గా మార్చాలని ఆయన సూచించారు. అమరావతికి బదులుగా లేదా దానితో సమాంతరంగా ఈ మూడు నగరాల క్లస్టర్‌ను అభివృద్ధి చేయడం ద్వారా పారిశ్రామికంగా, ఆర్థికంగా రాష్ట్రానికి గొప్ప ప్రయోజనం కలుగుతుందని వైసీపీ శ్రేణులు బలంగా విశ్వసిస్తున్నాయి.

రాజకీయ ప్రాధాన్యత – రాష్ట్ర భవిష్యత్తుపై కొత్త చర్చ ఎన్నికల ఫలితాల తర్వాత కొంత కాలం స్తబ్దుగా ఉన్న ఏపీ రాజకీయాల్లో, జగన్ ఇంటి వద్ద వెలసిన ఈ ఫ్లెక్సీలు కొత్త వేడిని రగిల్చాయి. రాజధాని విషయంలో ప్రస్తుత ప్రభుత్వ విధానాలకు భిన్నంగా, జగన్ మద్దతుదారులు 'మావిగన్' నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. ఈ మూడు జిల్లాల్లో ఉన్న సహజ వనరులు, ఓడరేవు సౌకర్యం (మచిలీపట్నం), రవాణా వ్యవస్థ (విజయవాడ), మరియు వాణిజ్య కేంద్రాలు (గుంటూరు) కలిస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఫ్లెక్సీలు కేవలం అభిమానం మాత్రమే కాకుండా, రాబోయే రోజుల్లో వైసీపీ అనుసరించబోయే రాజకీయ వ్యూహానికి సంకేతంగా కనిపిస్తున్నాయి.









# భవితకు భద్రత బయోగ్యాస్

1980ల్లోనే బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినప్పటికీ, మధ్యలో ఎల్పీజీ సబ్సిడీలు పెరగడం వల్ల ప్రజలు ఈ సహజ ఇంధనానికి దూరమయ్యారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒకప్పుడు వెలుగొందిన బయోగ్యాస్ ప్లాంట్లు నేడు శిథిలావస్థకు చేరా యి. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 20కోట్లకు పైగా పశుసంపద మనకు ఇంధన గని వంటిది. వీటి నుంచి వచ్చే పేడను, పంట అవశేషాలను, వంటింటి వ్యర్థాలను శాస్త్రీయంగా వినియోగిస్తే ప్రతి గ్రామం ఒక 'శక్తి కేంద్రం'గా మారుతుంది. వ్యర్థాలను కేవలం సమస్యగా చూడకుండా, ఒక విలువైన వనరుగా మార్చుకోవాల్సిన సమయం ఆసన్న మైంది. గణాంకాల ప్రకారం, ఒక సాధారణ కుటుంబం బయోగ్యాస్ ప్లాంట్ ద్వారా ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు ఆదా చేయవచ్చు. అయినప్పటికీ, దేశం లో కేవలం 0.3 శాతం కుటుంబాలే బయోగ్యాస్ వాడు తుండటం, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు ఇందులో వెనుక బడి ఉండటం శోచనీయం. బయోగ్యాస్ కేవలం వంట ఇంధనం మాత్రమే కాదు, వ్యవసాయానికి ఒక వరప్రసా దం.

ప్లాంట్ నుంచి వచ్చే 'స్లరీ' భూమికి అద్భుతమైన ఎరువుగా పనిచేస్తుంది, తద్వారా రసాయన ఎరువుల ఖర్చు తగ్గుతుంది. ప్లాంట్ల నిర్మాణం, నిర్వహణ ద్వారా గ్రామీణ యువతకు స్థానికంగానే ఉపాధి లభిస్తుంది. వ్యర్థా నిర్వహణ సులభతరం కావడంతోపాటు కాలుష్యం తగ్గు తుంది. ఈ వ్యవస్థలో మార్పు రావాలంటే కేవలం రాయి తీలు ఇస్తే సరిపోదు. సర్పంచులు, పంచాయతీ సభ్యులు బయోగ్యాస్ ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి. ఉత్త మ ప్రతిభ కనబరిచిన గ్రామాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలి. పట్టణవాసులు సోలార్ ప్యానెల్స్, ఇండక్షన్ స్టవ్లపై దృష్టి పెట్టాలి. ఐఐటీ హైదరాబాద్రూపొందిం చిన రూ.500 చౌక సోలార్ కుక్కర్ వంటి ఆవిష్కరణల ను ప్రభుత్వం భారీగా ప్రోత్సహించాలి. ఇంధన స్వావలం బన అనేది దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిది. ఎల్పీజీపై ఆధారపడటాన్ని తగ్గిస్తూ బయోగ్యాస్, సోలార్, విద్యుత్ వంట వ్యవస్థలను ఏకోన్ముఖంగా ముందుకు తీసు కెళ్లాలి. ప్రతిగ్రామం తనవంట అవసరాలకు స్వయంసమృద్ధి సాధించినప్పుడే, దేశం నిజమైన ప్రగతి పథంలో పయనిస్తుంది.

# నారీశక్తి బలోపేతానికి సమష్టి కృషి

మరికొన్ని రోజుల్లో దేశంలోని అన్ని ప్రాంతాల్లో పండగ వాతావరణంతో సందడి మొదలు కాబో తున్నది. అస్సాం ప్రజలు రొంగాలి బిహు జరుపుకొంటే, ఒడిశా ప్రజలు మహా బిషుబ పాన సంక్రాంతి నిర్వహిస్తా రు. పశ్చిమ బెంగాల్లో పొయిలా బైశాఖి బెంగాలీల నూతన సంవత్సరానికి నాంది పలికితే కేరళలో సంబరంగా విషు పండగ నిర్వహిస్తారు. తమిళనాడులో పుత్తాండు పర్వదినా న్ని, పంజాబ్ సహా ఉత్తర భారతంలోని ఇతర ప్రాంతాల్లో బైశాఖీ వేడుకను చేసుకుంటారు. ఇవన్నీ ఆశాభావాన్ని, సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయి. దేశ విదేశాల్లో ఈ వేడుకలను నిర్వహించుకొనే వారందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ పవిత్ర ఉత్సవాలు అందరి జీవితా ల్లోనూ ఆనందాన్నీ, సౌభాగ్యాన్నీ తీసుకురావాలని ఆకాంక్షి స్తున్నాను. ఏప్రిల్ 11 నుంచి మహాత్మా ఫూలే



200 జయంత్యుత్సవాలను మనం ప్రారంభించుకుంటున్నాం. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్కు యావత్ భారతదేశం నివాళి అర్పి స్తుంది. ఈ ప్రత్యేక సందర్భాలే కాకుండా, మన హృద యాలూ, ఆలోచనలూ పునర్నవీకరణ స్ఫూర్తితో నిండిన వేళ.. మన దేశం మరో చారిత్రక విజయం ముంగిట నిలబడింది.

# వెక్కి వెక్కి ఏడ్చిన మిల్లర్..

ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య జరిగిన మ్యాచ్ చివరి బంతి వరకు ఉత్కంఠను రేకెత్తించింది. గుజరాత్ టైటాన్స్ ఒకే ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. అయితే, మ్యాచ్ కీలక దశలో రెండు బంతుల్లో రెండు పరుగులు చేయాల్సిన సమయంలో డేవిడ్ మిల్లర్ ఒక తప్పుడు నిర్ణయం తీసుకున్నాడు.



అయితే.. తాను చేసిన తప్పుకు గ్రౌండ్‌లోనే డేవిడ్ మిల్లర్ ఎంతో కుమిలిపోయాడు. కన్నీరు సైతం పెట్టుకున్నాడు. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్ తన అఫీసియల్ ఎక్స్ హ్యాండిల్‌లో ఓ వీడియోను పంచుకుంది.మ్యాచ్ అనంతరం ఢిల్లీ డ్రెస్సింగ్ రూమ్‌లో మిల్లర్ తీవ్ర భావోద్వేగానికి లోనయినట్లు ఆ వీడియోలో కనిపిస్తోంది. తాను తీసుకున్న నిర్ణయం జట్టును ఓడించిందన్న బాధలో ఉన్న మిల్లర్‌ను కోచ్ హేమంగ్ బదానీ ఓదార్చుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విజయంతో టైటాన్స్ తమ మూడో ప్రయత్నంలో పాయింట్ల ఖాతా తెరువగా, ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం గెలిచే మ్యాచ్‌ను చేజార్చుకుని నిరాశలో మునిగిపోయింది.

అసలేం జరిగిందంటే? ఈ మ్యాచ్‌లో ఢిల్లీ విజయానికి చివరి 2 బంతుల్లో 2 పరుగులు కావాల్సిన సమయంలో డేవిడ్ మిల్లర్ క్రీజులో ఉన్నాడు. డేవిడ్ మిల్లర్ అప్పటికే 20 బంతుల్లో 41 పరుగులు చేసి మంచి ఫామ్‌లో ఉన్నాడు. అయితే ఐదో బంతికి సింగిల్ తీసి కుల్దీప్ యాదవ్‌కు స్ట్రైక్ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ.. తానే మ్యాచ్ ఫినిష్ చేయాలనే ఉద్దేశంతో డేవిడ్ మిల్లర్ పరుగు తీయడానికి నిరాకరించాడు. కానీ చివరి బంతిని డేవిడ్ మిల్లర్ కనెక్ట్ చేయలేకపోవడంతో రన్ కోసం ప్రయత్నించడంతో కుల్దీప్ యాదవ్ రనౌట్ అయ్యాడు. దీంతో ఢిల్లీ ఒక్క పరుగుతో ఓడిపోయింది.

# ఆర్సీబీ, కోహ్లీపై పాక్ మాజీల ప్రశంసలు..!



ఐపీఎల్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అదరగొడుతోంది. వరుసగా రెండు మ్యాచ్‌లలో విజయాలు సాధించింది. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత గత సీజన్‌లో తొలి టైటిల్ ముద్దాడిని ఆర్సీబీ .. ఈ సీజన్‌లోనూ అదే జోరు కొనసాగిస్తోంది. దీంతో ప్లే ఆఫ్స్ రేసులో దూసుకెళ్తోంది. గతంలో ఆర్సీబీ అంటే బ్యాటింగ్‌లో బలంగా కనిపించినా.. బౌలింగ్‌లో మాత్రం తేలిపోయేది. కానీ గత సీజన్ నుంచి ఆ జట్టు పరిస్థితి మారింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తాచాటుతోంది. ఇదే విషయంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు బాసిత్ అలీ , కమ్రాన్ అక్మల్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఆర్సీబీ మాస్టర్‌మైండ్ విరాట్ కోహ్లీనే అని ప్రశంశించారు.

గతంలో ఆర్సీబీ బౌలింగ్ బలహీనంగా ఉండేదని బాసిత్ అలీ వ్యాఖ్యానించాడు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని.. ఆ జట్టు బలంగా కనిపిస్తోందని చెప్పుకొచ్చాడు. ముఖ్యంగా ఆర్సీబీలోని జాకబ్ డఫీ, కృనాల్ పాండ్య వంటి ఆటగాళ్లు జట్టుకు కీలకంగా మారారని పేర్కొన్నారు. ఏది ఏమైనా.. ఆర్సీబీ కెప్టెన్ ఎవరున్నా.. మైదానంలో అసలు మాస్టర్‌మైండ్ మాత్రం విరాట్ కోహ్లీనే అని బాసిత్ అభిప్రాయపడ్డాడు. కెప్టెన్‌గా పటీదార్ ఉన్నప్పటికీ.. గేమ్‌ను నడిపించేది మాత్రం కోహ్లీ ఆలోచనలే అని చెప్పుకొచ్చాడు.

మరోవైపు కమ్రాన్ అక్మల్ మాత్రం ఆర్సీబీ మేనేజ్‌మెంట్‌పై ప్రశంసలు కురిపించాడు. ఆ జట్టు హెడ్ కోచ్ ఆండీ ఫ్లవర్, మెంటార్ దినేష్ కార్తీక్ జట్టు కోసం పక్కా ప్లాన్స్ సిద్ధం చేశారని వ్యాఖ్యానించాడు. సీజన్ ప్రారంభానికి కొన్ని నెలల ముందు నుంచే వీరు వర్క్ చేయడం స్టార్ట్ చేశారని.. అదే ఇప్పుడు ఆర్సీబీ విజయంలో కీలకపాత్ర పోషిస్తోందని చెప్పాడు. ఈ సీజన్‌లో విరాట్ కోహ్లీ చాలా అగ్రెసివ్‌గా కనిపిస్తున్నాడని.. అతడిలో పరుగుల దాహం, ఆటిట్యూడ్ ఏమాత్రం తగ్గలేదన్నాడు.

టిమ్ డేవిడ్‌ను ముంబై ఇండియన్స్ వదిలేయడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని కమ్రాన్ అక్మల్ వ్యాఖ్యానించాడు. ఆర్సీబీలో అతడు సుదీర్ఘంగా కొనసాగే అవకాశం ఉందని అంచనా వేశాడు. టిమ్ డేవిడ్ క్రీజులో ఉంటే సిక్స్, ఫోర్ తప్ప మరేం కనిపించట్లేదని బాసిత్ అని కొనియాడాడు.



# విరాట్ కోహ్లీతో పోలికా? బాబర్ ఆజం సీరియస్

ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఒక రిపోర్టర్ బాబర్ ఫినిషింగ్ సామర్థ్యాన్ని తక్కువ చేస్తూ అడిగిన ప్రశ్న వివాదానికి దారితీసింది."విరాట్ కోహ్లీ తన జట్టును ఒంటిచేత్తో గెలిపించి, మ్యాచ్‌లను క్లోజ్ చేసినట్లుగా మీరు ఎందుకు చేయలేకపోతున్నారు?" అని రిపోర్టర్ ప్రశ్నించగా..దీనికి బాబర్ ఆజం ఘాటుగా బదులిచ్చారు. "మీరు ఏ ఉద్దేశంతో ఈ ప్రశ్న అడుగుతున్నారో నాకు అర్థమవుతోంది. ఆ చర్చను ఇక్కడితో ఆపేయండి" అంటూ రిపోర్టర్ నోరు మూయించారు. తాను కూడా కెరీర్‌లో ఎన్నో మ్యాచ్‌లను విజయవంతంగా ముగించానని, గణాంకాలు చూస్తే ఆ విషయం అర్థమవుతుందని బాబర్ స్పష్టం చేశారు.



బాబర్ ఆజం ఇచ్చిన సమాధానంపై నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. బాబర్ అభిమానులు ఆయనకు మద్దతుగా నిలుస్తూ.. గెలిచిన మ్యాచ్‌లో ఇలాంటి ప్రతికూల ప్రశ్నలు అడగడం సరికాదని వాదిస్తున్నారు. అయితే విరాట్ కోహ్లీ అభిమానులు, ఇతర క్రికెట్ విశ్లేషకులు మాత్రం.. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే బాబర్ తన ఫినిషింగ్ సామర్థ్యాన్ని, స్ట్రైక్ రేట్‌ను మెరుగుపరుచుకోవాల్సిందేనని అభిప్రాయపడుతున్నారు. బాబర్ తనపై వస్తున్న విమర్శలకు మైదానంలోనే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు.





# విశ్వవేదికపై ఆ ముగ్గురు!

అణచివేతకు వ్యతిరేకంగా వినిపిస్తున్న ఒక శక్తివంతమైన గొంతుక రేష్మా సౌజాని. టెక్నాలజీ రంగంలో అమ్మాయిల ముద్ర వేసినా.. అమెరికా అధ్యక్ష అభ్యర్థినే సూటిగా ప్రశ్నించి ఉక్కిరిబిక్కిరి చేసినా అది ఆమెకే సాధ్యం. రేష్మా సౌజాని నేపథ్యం ఒక సినిమా కథను తలపిస్తుంది. ఆమె తల్లిదండ్రులు ఉగాండాలో స్థిరపడిన భారతీయులు. 1970లలో అక్కడి నియంత ఇడీ అమీన్ భారతీయులను దేశం నుంచి వెళ్లగొట్టినప్పుడు ఆమె కుటుంబం సర్వం కోల్పోయి శరణార్థులుగా అమెరికా చేరుకుంది. ఇల్లినాయిస్‌లోని ఒక సాధారణ వాతావరణంలో పెరిగిన రేష్మా తన తల్లిదండ్రులు అనుభవించిన వివక్షను, కష్టాలను చూస్తూ పెరిగారు. అదే ఆమెలో పోరాటపటిమను పెంచింది. 2010లో అమెరికా కాంగ్రెస్‌కు పోటీచేసిన తొలి భారత సంతతి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు.

2024 సెప్టెంబర్‌లో జరిగిన ఒక బహిరంగ వేదిక అది. దానిపై అప్పటి అమెరికా అధ్యక్ష అభ్యర్థి (ప్రస్తుత అధ్యక్షుడు) డొనాల్డ్ ట్రంప్ ఉన్నారు. అందరూ రాజకీయాల గురించి అడుగుతుంటే రేష్మా సౌజాని మాత్రం సూటిగా ఒక ప్రశ్న అడిగారు. "అమెరికాలో సామాన్య కుటుంబాలకు శిశు సంరక్షణ భారం కొండలా మారుతోంది. దీనిపై మీ ప్రణాళిక ఏంటి?". ఈ ప్రశ్నకు ట్రంప్ తడబడటం అప్పట్లో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. గణాంకాల ప్రకారం.. అమెరికాలోని యువ తల్లిదండ్రులు తమ ఆదాయంలో 20 శాతానికిపైగా కేవలం పిల్లల సంరక్షణకే ఖర్చు చేస్తున్నారు. ఈ సమస్యను జాతీయ అజెండాగా మార్చిన ఘనత రేష్మాదే.

రేష్మా ప్రయాణం ఈనాటిది కాదు. 2012లో ఆమె 'గర్ల్స్ హూ కోడ్' అనే విప్లవాత్మక సంస్థను స్థాపించారు. అప్పట్లో టెక్నాలజీ అంటే కేవలం అబ్బాయిల సామ్రాజ్యమే అనే భావన ఉండేది. దానిని చెరిపివేస్తూ ఇప్పటి వరకు 7.6 లక్షల మందికిపైగా విద్యార్థినులకు కోడింగ్ నేర్పించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో మహిళా ఇంజినీర్ల సంఖ్య పెరగడానికి ఆమె వేసిన పునాదులే కారణం.

కరోనా మహమ్మారి తర్వాత మహిళలు ఉద్యోగాల కంటే పిల్లల పెంపకానికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సి రావడం ఆమెను కలచివేసింది. అందుకే 'మామ్స్ ఫస్ట్' అనే లాభాపేక్షలేని సంస్థను స్థాపించి, పనిచేసే తల్లుల కోసం 'పెయిడ్ లీవ్', సరసమైన ధరకే చైల్డ్‌కేర్ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ఆమె పోరాటం ఫలించి న్యూయార్క్ ప్రభుత్వం ఇటీవల ఐదేళ్లలోపు పిల్లలందరికీ 'యూనివర్సల్ కేర్' అందిస్తామని ప్రకటించింది. దీని కోసం 1.7 బిలియన్ డాలర్లు కేటాయించింది.

అమెరికా శిశు సంరక్షణ సంక్షోభాన్ని జాతీయస్థాయి చర్చగా మార్చడంలో ఆమె చూపిన తెగువను, నాయకత్వాన్ని గుర్తిస్తూ టైమ్ మ్యాగజైన్ ఆమెను 2026 'విమెన్ ఆఫ్ ది ఇయర్' జాబితాలో చేర్చింది.

మందులేని వ్యాధికి మార్గం చూపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న శాస్త్రవేత్త రేష్మా కేవల్ రమణి. ముంబై వీధుల నుంచి ప్రపంచస్థాయి బయోటెక్ దిగ్గజం వరకు ఆమె ప్రయాణం అసాధారణం. 1973లో ముంబైలో జన్మించిన రేష్మా తన 11వ ఏట తల్లిదండ్రులతో కలిసి అమెరికాకు వలస వెళ్లారు. అక్కడ చిన్న అపార్ట్‌మెంట్‌లో ఉంటూ కష్టపడి చదివి మెడిసిన్ పూర్తిచేశారు. "మా ఇంట్లో రెండే ఆప్షన్లు ఉండేవి. ఒకటి ఇంజినీర్ అవడం, రెండు డాక్టర్ కావడం. నేను డాక్టర్ ఎంచుకున్నాను" అని ఆమె చెబుతుంటారు. బోస్టన్ యూనివర్సిటీలో మెడిసిన్ పూర్తిచేసిన రమణి.. కిడ్నీ వ్యాధుల నిపుణురాలిగా కెరీర్ మొదలుపెట్టి బయోటెక్ రంగంవైపు అడుగులు వేశారు.

నేడు అమెరికా బయోటెక్ దిగ్గజం 'వర్టెక్స్ ఫార్మాస్యూటికల్స్'కు సీఈవోగా ఉన్న ఆమె ప్రాణాంతకమైన 'సిస్టిక్ ఫైబ్రోసిస్' వ్యాధికి చికిత్స అందించడంలో ప్రపంచ ప్రసిద్ధి చెందారు. కేవలం మందులు తయారుచేయడమే కాకుండా 'సీఆర్ఐఎస్‌పీఆర్' అనే అత్యాధునిక జన్యుసవరణ టెక్నాలజీ ద్వారా రక్త సంబంధిత వ్యాధులను నయం చేసే అద్భుతాన్ని ఆమె ఆవిష్కరిస్తున్నారు. 'ఫార్చ్యూన్ 500' కంపెనీకి నాయకత్వం వహిస్తున్న తొలి భారత సంతతి మహిళగా రేష్మా కేవల్ రమణి రికార్డు సృష్టించారు. లాభాల కోసం కాకుండా రోగుల ప్రాణాలను కాపాడటమే పరమావధిగా ఆమె చేస్తున్న కృషిని గుర్తిస్తూ 'టైమ్ మ్యాగజైన్' ఆమెను 2026 'విమెన్ ఆఫ్ ది ఇయర్'గా ప్రకటించింది.

ముంబైలోని గ్లామర్ ప్రపంచం నుంచి వచ్చి మారుమూల పల్లెల్లో విద్యావిప్లవం కోరుకున్న విలక్షణ వ్యక్తిత్వం సఫీనా హుస్సేన్. లక్షల మంది బాలికల జీవితాల్లో చీకట్లు తొలగించిన స్ఫూర్తి ప్రదాత. సఫీనా హుస్సేన్ బాలీవుడ్ ప్రముఖ నటుడు, దివంగత యూసుఫ్ హుస్సేన్ కుమార్తె. ముంబైలోని విలాసవంతమైన వాతావరణంలో పెరిగినా, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఉన్నత చదువులు చదువుకున్నా ఆమె హృదయం మాత్రం తన దేశంలోని పేదరికంలో మగ్గుతున్న బాలికల కోసం తపించింది. అందుకే గ్లామర్ ప్రపంచాన్ని వదిలి సేవా పథాన్ని ఎంచుకున్నారు.


2007లో ఆమె 'ఎడ్యుకేట్ గర్ల్స్' సంస్థను స్థాపించారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రా(ష్ట్రాల్లోని అత్యంత వెనుకబడిన గ్రామల్లో ఇంటింటికీ తిరిగి, బడికి దూరమైన బాలికలను గుర్తించారు. ఇప్పటి వరకు 15 లక్షలమందికిపైగా బాలికల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించారు. గ్రామీణ భారతంలో ఆమె తెచ్చిన ఈ మార్పును ప్రపంచం గుర్తించింది. అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత పురస్కారాలు అందుకున్న సఫీనా.. 2026 'టైమ్స్ విమెన్ ఆఫ్ ది ఇయర్'గా నిలవడం భారతీయ సామాజిక సేవా రంగానికి దక్కిన గౌరవం.



# ద్రాక్ష తినేముందు

ద్రాక్ష పండ్లను గుత్తులుగా ఉంచి మాత్రమే కడగాలి. పండ్లను గుత్తి నుంచి వేరుచేసి కడిగితే వాటిపై ఉన్న రసాయనాలు, దుమ్ము లోపలికి వెళ్లే అవకాశం ఉంటుంది. ఒక గిన్నెలో సగానికి పైగా మంచినీటిని తీసుకుని అందులో చెంచా ఉప్పువేసి కలపాలి. ఈ నీటిలో ద్రాక్ష పండ్ల గుత్తులను ఉంచి పావు గంటసేపు నాననివ్వాలి. తరువాత వాటిని మరోసారి మంచినీటితో కడగాలి. అప్పుడే వాటిమీద ఉన్న పురుగుమందుల అవశేషాలు తొలగిపోతాయి.
వెడల్పాటి గిన్నెలో మంచినీటిని తీసుకుని అందులో రెండు చెంచాల నిమ్మరసాన్ని కలపాలి. ఈ నీటితో ద్రాక్ష పండ్ల గుత్తులను కడిగితే వాటిమీద ఉన్న బ్యాక్టీరియా నశిస్తుంది. అలాగే బేకింగ్ సోడా కలిపిన నీళ్లలో ద్రాక్ష పండ్ల గుత్తులను కొద్దిసేపు నానబెట్టి ఆపైన చేత్తో రుద్ది కడిగితే వాటి మీద పేరుకున్న రసాయనాలు తొలగిపోతాయి.
వెనిగర్ కలిపిన నీళ్లలో ద్రాక్ష పండ్ల గుత్తులు వేసి పది నిమిషాలు నానబెట్టి ఆ తరువాత మంచినీటితో కడిగితే వాటిపై చేరిన దుమ్ము, ధూళి తొలగిపోతాయి. లేదంటే గోరువెచ్చటి నీటితో కడిగినా సరిపోతుంది.
ద్రాక్ష పండ్ల గుత్తులను గిన్నెలో ఉంచి వాటిమీద పంపు నీరు ధారగా పడేలా చేసి కడగడం మంచిది.

# ఈ వ్యాధులే శరీరంలో ప్లేట్‌లెట్లు తగ్గడానికి కారణం



ప్లేట్‌లెట్లు మన శరీరానికి చాలా అవసరమైనవి. ఇవి రక్తంలో ఉండే చిన్న కణాలు, గాయాలప్పుడు రక్తం గడ్డకట్టే ప్రక్రియలో ముఖ్యపాత్ర వహిస్తాయి. శరీరంలో ప్లేట్‌లెట్లు తక్కువగా ఉంటే, చిన్న గాయాలు కూడా పెద్ద సమస్యగా మారవచ్చు. సాధారణంగా ఆరోగ్యకరమైన వ్యక్తిలో ఒక్క మైక్రోలీటర్ రక్తంలో 1.5 లక్షల నుండి 4.5 లక్షల ప్లేట్‌లెట్లు ఉంటాయి. 1.5 లక్షల కంటే తక్కువ ఉంటే జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. 50 వేల కంటే తక్కువ ప్లేట్‌లెట్లు ఉంటే ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా ఉంటుంది. 20 వేల కంటే తక్కువ ఉంటే ప్రాణాంతకం కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఈ వ్యాధులే శరీరంలో ప్లేట్‌లెట్లు తగ్గడానికి కారణం
డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు
టైఫాయిడ్, ఇతర వైరల్ జ్వరాలు కాలేయ సమస్యలు (సిర్రోసిస్)
బోన్ మారో సమస్యలు
క్యాన్సర్, కీమోథెరపీ
ఆటోఇమ్యూన్ వ్యాధులు
ప్లేట్‌లెట్ లోపం లక్షణాలు
సులభంగా గాయపడటం
రక్తస్రావం ఆగకపోవడం
చర్మంపై ఎరుపు లేదా ఊదా రంగు మచ్చలు
ముక్కు, దంతాల నుండి రక్తస్రావం
మహిళల్లో నెలసరి సమయంలో అధిక రక్తస్రావం
అలసట, నీరసం, తల తిరగడం

ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించడం చాలా ముఖ్యం.

# మెట్రో ఈవినింగ్ సినిమా

## ఎప్పుడూ అబ్బాయిలతోనే స్నేహం చేసే నటి



మృణాల్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. తాను ఎప్పుడూ అబ్బాయిల మధ్యే పెరిగానని చెప్పుకొచ్చారు. గతంలో తనకు అమ్మాయిలతో స్నేహం చేయడం అస్సలు సాధ్యం కాదనిపించేదట. స్నేహితుల బృందంలో ఐదుగురు అబ్బాయిలు ఉంటే ఏకైక అమ్మాయిగా తానే ఉండేవారు. అమ్మాయిల మధ్య ఉండే సంభాషణలు లేదా వారి స్నేహ బంధం తనకు సెట్ కాదని భావించేవారట. అయితే కాలక్రమేణా మహిళా స్నేహాలలోని గొప్పతనాన్ని.. అందులో ఉండే భావోద్వేగాలను, మద్ధతును ఇప్పుడు మనస్ఫూర్తిగా అర్థం చేసుకున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో పర్సంటేజ్ సెగ.. గిల్డ్‌లో ముసలం! ఈ మార్పుకు ప్రధాన కారణం మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా అని

మృణాల్ ఎంతో గర్వంగా చెబుతున్నారు. తమన్నాను ఒక అత్యంత స్వచ్ఛమైన మనసున్న వ్యక్తి గా అభివర్ణించారు. తమన్నా అంటే తనకు ఎంతో ఇష్టమని.. ఆమె తన హృదయాన్ని గెలుచుకుందని పేర్కొన్నారు. కేవలం స్నేహితురాలిగానే కాకుండా.. తనకు ఎంతో ధైర్యాన్ని, బలాన్ని ఇచ్చే వ్యక్తిగా తమన్నా నిలుస్తోందని మృణాల్ కొనియాడారు. జీవితాన్ని ఎలా ఆస్వాధించాలి.. ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఎలా ఉండాలి అనే విషయాల్లో తమన్నా తనకు నిరంతరం మార్గనిర్దేశం చేస్తుంటారని మృణాల్ వెల్లడించారు.

అక్కినేని ఇంటి కెళ్ళి షాక్ ఇచ్చిన క్రిష్ణ వీరిద్దరి స్నేహం వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. వీరిద్దరూ మొదటిసారి హైదరాబాద్ వెళు న్న ఒక విమాన ప్రయాణంలో కలుసుకున్నారు. ఆ చిన్న ప్రయాణంలోనే వారి మధ్య మాటలు కలిసి.. అది ఒక బలమైన బంధానికి పునాది వేసింది. ఆ తర్వాత వారు లస్ట్ స్టోరీస్ 2 అనే ప్రాజెక్ట్‌లో నటించినా.. వేర్వేరు విభాగాల్లో నటించారు. కానీ నిజజీవితంలో మాత్రం ఒకరికొకరు సోదరీమణులుగా మారిపోయారు. తమన్నా దగ్గర తాను ఏ విషయంలోనైనా ఎంతో స్పష్టంగా.. ఎటువంటి ఫిల్టర్లు లేకుండా మనసు విప్పి మాట్లాడగలనని మృణాల్ సంతోషం వ్యక్తం చేశారు. వీరి స్నేహంలో ముఖ్యంగా మారాయి. వెండితెరపై పోటీ పడే ఇద్దరు నటీమణులు ఇలా సోదరీమణుల్లా కలిసి మెలిసి ఉండటం నిజంగా అభినందించదగ్గ విషయం.

## అన్నయ్య సినిమా ఓపెనింగ్ కు తమ్ముడు ముఖ్య అతిధి



గతంలో చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్ బస్టర్ హిట్ అందించిన దర్శకుడు బాబీ, మరోసారి మెగాస్టార్‌ను పవర్‌ఫుల్ రోల్‌లో చూపించేందుకు సిద్ధమయ్యారు. ఈ చిత్రాన్ని కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తుండగా, యంగ్ సెన్సేషన్ థమన్ సంగీతం అందించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు చిత్రయూనిట్ సన్నాహాలు చేస్తోంది. మళ్ళీ బాబీ దర్శకత్వంలో మెగాస్టార్ ఎలాంటి విజువల్స్ ప్లాన్ చేస్తున్నారోనని టాలీవుడ్ మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.



మెగా ఫ్యాన్స్‌లో జోష్ పవన్ కళ్యాణ్ హాజరవుతారనే వార్త వినగానే మెగా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు. అయితే దీనిపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తన రాజకీయ కార్యకలాపాలతో పాటు తన సొంత సినిమాల్లో బిజీగా ఉన్నప్పటికీ, అన్నయ్య సినిమా కావడంతో కచ్చితంగా వస్తారని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. 'చిరు 158' ప్రాజెక్ట్ అనౌన్స్ అయినప్పటి నుండే భారీ అంచనాలు నెలకొనగా, ఇప్పుడు పవన్ ఎంట్రీతో ఆ అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయి.

## 'ధురంధర్ 2' పాట వివాదం




రణవీర్ సింగ్ నటించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. అయితే ఈ చిత్రంలోని 'హమ్ ప్యార్ కర్నే వాలే' పాటపై కాపీరైట్ వివాదం మొదలైంది. తమ అనుమతి లేకుండా ఈ ఓల్డ్ క్లాసిక్ సాంగ్‌ను రీమిక్స్ చేశారంటూ త్రిమూర్తి ఫిల్మ్స్ సంస్థ కోర్టును ఆశ్రయించింది. పాటని సినిమా నుంచి తొలగించాలని, లేదంటే నష్ట పరిహారం చెల్లించాలని పిటిషన్ దాఖలు చేసింది.

## అల్లు అర్జున్ 'రాకా' టైటిల్ వెనుక రహస్యమిదే

అల్లు అర్జున్ కొత్త లుక్‌పై సోషల్ మీడియాలో అప్పుడే చర్చ మొదలైంది. గతంలో తమిళ నటులు విక్రమ్ 'ఐ' చిత్రంలోనూ, కార్తీ 'కాష్మోరా' సినిమాలోనూ ఇటువంటి భిన్నమైన గెటప్స్ వేసిన విషయాన్ని నెటిజన్లు గుర్తు చేస్తున్నారు. ఈ లుక్ వాటిని పోలి ఉందంటూ కొందరు విమర్శిస్తున్నప్పటికీ, ఒక స్టార్ హీరో అయి ఉండి తన ఇమేజ్‌ను పక్కన పెట్టి ఇలాంటి సాహసోపేతమైన ప్రయోగాలు చేస్తున్నందుకు బన్నీని సినీ విశ్లేషకులు మెచ్చుకుంటున్నారు. 'పుష్ప' తర్వాత అల్లు అర్జున్ నటిస్తున్న ఈ విభిన్న చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.




## అఖిల్ 'లెనిన్' రిలీజ్ డేట్ ఫిక్స్




నిజానికి 'లెనిన్' చిత్రాన్ని మే 1వ తేదీనే విడుదల చేయాలని మేకర్స్ మొదట ప్లాన్ చేశారు. అయితే, అదే సమయంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా కూడా విడుదలకు సిద్ధంగా ఉండటంతో బాక్సాఫీస్ వద్ద పెద్ద క్లాష్ ఏర్పడే అవకాశం కనిపించింది. రెండు భారీ చిత్రాలు ఒకేసారి తలపడితే వసూళ్లపై ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో, చిత్ర బృందం వెనక్కి తగ్గి జూన్ 26ను ఎంచుకుంది. మరోవైపు రామ్ చరణ్ 'పెద్ది' చిత్రానికి సంబంధించిన కొత్త రిలీజ్ డేట్ గురించి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## పెద్ది సినిమాలో స్పెషల్ సాంగ్..




ఇక ఈ సినిమా గురించి మరో ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. యువ నటి మానస వారణాసి ఈ సినిమాలో రామ్ చరణ్‌తో కలిసి ఒక స్పెషల్ సాంగ్‌లో డ్యాన్స్ చేయనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు చాలా సాఫ్ట్ ఇమేజ్‌తో కనిపించిన మానస ఇలా గ్లామర్ సాంగ్ చేయడం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.

మానస కెరీర్‌కు ఇది కీలక మలుపా? ఈ పాట ప్రేక్షకులను ఆకట్టుకుంటే మానస వారణాసి కెరీర్‌కు పెద్ద ప్లస్ అవుతుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. అయితే ఈ వార్తలపై ఇప్పటివరకు చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సినిమాలో హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటిస్తుండగా, సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. అంతకుముందు ఈ సాంగ్ కోసం మృణాల్ ఠాకూర్ను సంప్రదించగా ఆమె తిరస్కరించినట్లు సమాచారం.

## చైతూ, రష్మికలకు INCA పురస్కారాలు




Congratulations Queen ❤️🔥




దేశంలోని 12 సినీ పరిశ్రమలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ ఈనెల 16న ముంబైలో INCA అవార్డుల వేడుక ఘనంగా జరగనుంది.'తండేల్' చిత్రంలో అద్భుతమైన నటనకు గానూ నాగచైతన్య ఈ పురస్కారాన్ని దక్కించుకున్నారు.'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాలో నటనకు గానూ రష్మిక మందన్నా ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. గద్దర్ పురస్కారాల తర్వాత మళ్ళీ వీరిద్దరూ కలిసి జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న వేదికపై అవార్డులు అందుకోవడం విశేషం.

## బ్లాక్ బికినీలో హీట్ పెంచేస్తున్న అక్షర



సినీ పరిశ్రమలో గ్లామరస్ పాత్రలకు థ్రిల్ చేసే నటీమణుల్లో అక్షర గౌడ ఒకరు. మోడలింగ్ రంగం నుంచి వెండితెరకు పరిచయమైన ఈ కన్నడ బ్యూటీ, తనదైన శైలిలో గుర్తింపు తెచ్చుకుంది. కేవలం గ్లామర్ షోకే పరిమితం కాకుండా, విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తోంది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే అక్షర, తన లేటెస్ట్ ఫోటోషూట్‌లతో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తుంటుంది. వేసవి కాలం కావడంతో సమ్మర్ వైబ్స్ తో ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గ్లామర్ పరంగా అక్షర గౌడ ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటుంది. ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇచ్చే ఆమె, తన ఫిట్నెస్ ని చాలా పర్ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తోంది. ఈ ఫోటోల్లో ఆమె కాన్ఫిడెన్స్ లెవల్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేవలం స్కిన్ షో మాత్రమే కాకుండా, ఒక ప్రొఫెషనల్ మోడల్ తరహాలో ఆమె ఎక్స్‌ప్రెషన్స్ ఉన్నాయి. బీచ్ బ్యాక్‌డ్రాప్‌లో సూర్యరశ్మి పడుతున్న వేళ ఆమె స్కిన్ టోన్ ఫోటోలకు మరింత గ్లో తీసుకొచ్చింది. సెలబ్రిటీల నుంచి అభిమానుల వరకు చాలా మంది ఈ ఫోటోలపై తమదైన శైలిలో స్పందిస్తున్నారు.

Published, Printed, Edited and Owned by **DEVARAKONDA KALIDAS** Printed at DK Publications, 2-3-691/1/A, CPL Main Road, Amberpet, Hyderabad and Published at D.No.1-9-628/4, J.P.Residency, Vidyangar, Hyderabad - 44, **Editor: D.Kalidas, RNI.NO.68319/98, Post Regd.No. HSE/953/2014-16** Phone: 99126 14007, 040-27421007